బుధవారం 25, డిసెంబర్ 2024

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## రాష్ట్రంలో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ

బీపీసీఎల్ బోర్డు తీర్మానం

4



## ప్రపంచానికి పండుగ దినం క్రిస్మస్

అమరావతి (చైతన్య రథం): క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 'సర్వ మానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన యుగకర్త యేసు క్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగ దినం. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు నా శుభాకాంక్షలు. ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చునని తన జీవితం ద్వారా నిరూపించిన క్రీస్తు మార్గంలో నడుస్తూ సాటి మనిషికి మేలు చేయడమే మన ముందున్న కర్తవ్యం. ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగ గుణాలను అలవాటు చేసుకుని జీవితాన్ని శాంతిమయం చేసుకుందాం. సర్వ మానవాళికి మేలు కలగాలని ప్రభువును ప్రార్థిద్దాం' అంటూ ఎక్స్ వేదికపై క్రిస్మస్ సందేశాన్ని సీఎం చంద్రబాబు పోస్టు చేశారు.




### ఉన్నత విద్య ప్రక్షాళనకు..

## వడివడిగా అడుగులు



- వర్శిటీలను సరస్వతీ నిలయాలుగా తీర్చిదిద్దటమే లక్ష్యం
- భ్రష్టుపట్టిన వ్యవస్థను గాడిలో పెట్టడమే ధ్యేయం
- ఉపాధి కల్పనే లక్ష్యంగా సంస్కరణలు
- ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్, పరిశోధన, ప్రమాణాలకు పెద్దపీట
- ఆరునెలల్లోనే వినూత్న మార్పులకు మంత్రి లోకేష్ శ్రీకారం

3

## వాళ్ల నైపుణ్యాన్ని వృథాకానివ్వొద్దు!



- చదువుకున్న మహిళలు గృహిణిలుగానే మిగిలిపోకూడదు
- మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఉపాధి అవకాశాలు
- కో-వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రం హోమ్‌తో మానవ వనరుల సమర్థ వినియోగం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు

2

## జీఐజేజీకి సహకరించండి

4

- కెపాసిటీ బిల్డింగ్ కమిషన్‌తో సీఎం భేటీ
- 'ఎక్స్' పోస్టులో వెల్లడించిన చంద్రబాబు



### రైతు కోసం..

5

## ముళ్ల కిరీటం మోస్తా

- ఎప్పటికీ రైతు గెలుపే నా గెలుపు
- సీఎం సంకల్పం అర్థం చేసుకుని ముందుకెళ్తా
- అగ్రి మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి స్పష్టీకరణ
- వ్యవసాయంపై సీఎం చంద్రబాబుది ప్రత్యేక శ్రద్ధ
- అప్పంకు మర్రెడ్డి సేవలు అవసరం: మంత్రి నిమ్మల
- రైతు కోసం మర్రెడ్డి పోరాటం వృథాకాలేదు: సవిత
- మర్రెడ్డి సేవలు మరింత విస్తృతం: కొల్లు రవీంద్ర
- సీఎం చంద్రబాబు విజనరీ నిర్ణయం: మనోహర్
- అగ్రి మిషన్ వైస్ చైర్మన్‌గా మర్రెడ్డి బాధ్యతల స్వీకారం
- అట్టహాసంగా సాగిన బాధ్యతల స్వీకార కార్యక్రమం


## 410 మంది ఉద్యోగుల తొలగింపు

- ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ జీవీ రెడ్డి ప్రకటన
- అక్రమాలపై ఉక్కుపాదం మోపుతాం
- వందల సంఖ్యలో అక్రమ నియామకాలు
- గత ప్రభుత్వంలో నేతల సిఫార్సులతో అడ్డగోలు నియామకాలు

8



## శ్రీవారి భక్తులకు మెరుగైన వసతులు.. నాణ్యమైన ఆహారం



- స్విమ్స్‌కు జాతీయ హోదాకు కేంద్రానికి సిఫార్సు
- దేశంలోని ప్రముఖ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం
- టీటీడీ పాలక మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు

4

## బోగస్ పట్టాలతో వైసీపీ నేతల నిర్వాకం

- గిరిజనుల భూములపై రూ.కోట్ల పరిహారం స్వాహా
- బయటకురాకుండా అంబటి, అనంత్‌బాబుకు ముడుపులు
- సీబీఐ విచారణకు ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు

8



## ఏపీ-టోయామా అవగాహన ఒప్పందం

- రాష్ట్రంలో జపాన్ పెట్టుబడులకు ప్రత్యేక ప్రాధాన్యం
- డిజిటల్, ఔషధ తయారీ, సాంకేతిక రంగంలో సహకారం
- పరస్పర విద్య, సాంస్కృతిక సంబంధాల పెంపే లక్ష్యం

3

## సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌పై ఏసీబీ కేసు

- నిధుల దుర్వినియోగం వ్యవహారం

7

# వాళ్ల నైపుణ్యాన్ని వృథాకానివొద్దు!

- చదువుకున్న మహిళలు గృహిణిలుగానే మిగిలిపోకూడదు
- మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఉపాధి అవకాశాలు
- కో-వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రం హోమ్‌తో మానవ వనరుల సమర్థ వినియోగం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు


అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో కో-వర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్కింగ్ స్పేస్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం సచివాలయంలో సమీక్షించారు. కో-వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రం హోమ్‌తో మానవ వనరుల సమర్థ వినియోగం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్న వారికి ట్రైనింగ్ ఇచ్చి అవకాశాలు కల్పించాలని... అలాంటి వారికోసం వర్కింగ్ స్పేస్ క్రియేట్ చేయాలని సీఎం సూచించారు. చదువుకున్న మహిళలు గృహిణిలుగా మిగిలిపోకూడదు. వారికి అవకాశాలు కల్పించాలని సీఎం అభిప్రాయపడ్డారు. వర్క్ ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు విస్తృతంగా అవకాశాలు లభిస్తాయన్నారు. మహిళలను ఇంటికి, ఇంటిపనికి పరిమితం చేయడం సరికాదని సీఎం అన్నారు. ఇప్పటికీ చదువుకున్న మహిళలు ఇళ్లల్లో ఉంటున్నారని... వారికి వర్క్ ఫ్రం హోమ్ అందుబాటులోకి తెస్తే ఆన్‌లైన్ విధానంలో పనిచేసి ఉపాధి పొందుతారని అభిప్రాయపడ్డారు. మహిళల్లో ఎంతో సమర్థత, నైపుణ్యం ఉందని, కుటుంబ వ్యవహారాలు, బాధ్యత కారణంగా చాలామంది ఇళ్లకే పరిమితం అవుతున్నారన్నారు. ఇలాంటి వారికి అవకాశాలు కల్పిస్తే... ఎకనమిక్ యాక్టివిటీ పెరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటులో 2025 డిసెంబర్ చివరినాటికి 1.5 లక్షల సీట్లు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వివరించారు. ఒక్కో సీటుకు 50-60 చదరపు అడుగుల విస్తీర్ణం అవసరమని.. ప్రభుత్వ, ప్రైవేటు భవనాల్లో ఈ వర్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ప్రైవేటు, ప్రభుత్వ భవనాల్లో 22 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

రాష్ట్రంలో ప్రస్తుతం ఎంతమంది వర్క్ ఫ్రం హోమ్‌లో పనిచేస్తున్నారు, వారి అవసరాలు ఏంటనే సమాచారం సేకరించాలని అధికారులకు సీఎం సూచించారు. అదేవిధంగా ఇప్పటికే నిర్ణయించినట్లు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో 5చోట్ల భవనాలను గుర్తించాలని సీఎం ఆదేశించారు. ఆ ప్రాంతంలోని పరిశ్రమలను, విద్యా సంస్థలను ఇన్నోవేషన్ హబ్‌లకు అనుసంధానం చేయాలని సీఎం నిర్దేశించారు.




## ఒకే రాజధాని-అభివృద్ధి వికేంద్రీకరణ

## 6 నెలల పాలనలో చేసి చూపించిన కూటమి ప్రభుత్వం




**ఉత్తరాంధ్ర**
విశాఖ రైల్వే జోన్ । విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఊపిరి । గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన
రహదారుల నిర్మాణం । మెడ్ టెక్ జోన్ కు అధిక ప్రాధాన్యం । ప్రయారిటీ మీద భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు
గ్రామాల్లో కొత్త రోడ్లు । ఐటి, ఫార్మా హబ్ గా ఉత్తరాంధ్ర । పోలవరం ఎడమ కాలువ పనులు
కాలువలు పూడికతీత

**కోస్తా**
రాజధాని అమరావతి పనులు ప్రారంభం । పోలవరం నిర్మాణం పునః ప్రారంభం । ఆక్వా రంగానికి ఊతం
విజయవాడ తూర్పు బైపాస్ కి కేంద్రం ఆమోదం । రాజమండ్రి ఎయిర్ పోర్ట్ నుంచి, ఎక్కువ కనెక్టివిటీ
గ్రామాల్లో కొత్త రోడ్లు । సాగర్ కాలువ మరమ్మతు పనులు ప్రారంభం । సాగునీటి కాలువల పూడికతీత
రహదారుల నిర్మాణం

**రాయలసీమ**
రూ.2,500 కోట్లతో హంద్రీ నీవా పనులు ప్రారంభం । కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ఆమోదం
గ్రామాల్లో కొత్త రోడ్లు । ఓర్వకల్లు ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి రూ.2,786 కోట్ల ఖర్చుకి కేంద్రం ఆమోదం
కొప్పర్తిలో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి రూ.2,137 కోట్లు ఖర్చుకి కేంద్రం ఆమోదం । రహదారుల నిర్మాణం
ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, రెన్యువబుల్ ఎనర్జీకి ప్రోత్సాహం । లేపాక్షిలో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు చర్యలు

చైతన్యరథం

# ఉన్నత విద్య ప్రక్షాళనకు..

# వడివడిగా అడుగులు

- వర్శిటీలను సరస్వతీ నిలయాలుగా తీర్చిదిద్దటమే లక్ష్యం
- భ్రష్టుపట్టిన వ్యవస్థను గాడిలో పెట్టడమే ధ్యేయం
- ఉపాధి కల్పనే లక్ష్యంగా సంస్కరణలు
- ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్, పరిశోధన, ప్రమాణాలకు పెద్దపీట
- ఆరునెలల్లోనే అనూహ్య మార్పులకు మంత్రి లోకేష్ శ్రీకారం



అమరావతి (చైతన్యరథం): ఉన్నత విద్యావంతుడైన వ్యక్తి రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి అయితే ఎలా ఉంటుందో ఆచరణాత్మకకంగా చూపుతున్నారు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్. విద్యాశాఖ మంత్రిగా లోకేష్ బాధ్యతలు చేపట్టిన ఆరు నెలల్లోనే ఉన్నత విద్యారంగంలో సమూల ప్రక్షాళనకు నడుం కట్టారు. రాబోయే ఐదేళ్లలో విద్యావ్యవస్థను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రణాళి కాబద్ధంగా ముందుకు సాగుతున్నారు.మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆరునెలల్లో పరిశోధన, ప్రమాణాల మెరుగుదలకు పెద్దపీట వేస్తూ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు ఏకీకృత చట్టం అమలుకు కసరత్తు ప్రారంభించారు. విశ్వవిద్యాలయాల్లో ఏళ్లతరబడి ఖాళీగా ఉన్న సుమారు 3,300పోస్టుల భర్తీకి రూట్‌మ్యాప్ రూపొందించారు. అనుసంధన్ ప్రాజెక్ట్ కింద పరిశోధనల ప్రోత్సాహానికి ఐదు విశ్వవిద్యాలయాలను గుర్తించారు. యూనివర్సిటీల్లో విద్యాభ్యాసం పూర్తిచేసి, బయటకు వచ్చే ఏ విద్యార్థి కూడా నిరుద్యోగిగా ఉండరాదన్న లక్ష్యంతో సరికొత్త విద్యావ్యవస్థ రూపకల్పనకు చర్యలు ప్రారంభించారు. 2025-26 విద్యాసంవత్సరం నుంచి పరిశ్రమల అవసరాలు, సామాజిక అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల్లో మార్పులు చేసేందుకు వేగవంతంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఎన్ఆర్ఐఎఫ్ ర్యాంకింగ్ మెరుగుదలకు కృషి

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ మెరుగుదలకు వ్యూహాత్మక ఫ్రేమ్‌వర్క్, మెంటార్‌షిప్ కమిటీలు ఏర్పాటు చేశారు. సమగ్ర పరీక్షల నిర్వహణ వ్యవస్థ ద్వారా పరీక్ష ప్రక్రియల ఆటోమేషన్ కోసం దశలవారీ ప్రణాళిక రూపొందించారు. మెరుగైన యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలు కోసం ఢిల్లీ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతోపాటు ఈ-సమర్థ్ వ్యవస్థ ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో పురోగతిలో ఉంది. అన్ని రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంస్థలు, ఇంజినీరింగ్ II & IV సెమిస్టర్ విద్యార్థుల కోసం స్వయం ప్లస్ కోర్సులను ఆన్‌బోర్డ్ చేసి అమలుచేస్తున్నారు.ఇందుకోసం 1,800కు పైగా నైపుణ్య కోర్సులను అకడమిక్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్‌లలోకి చేర్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 22 శాతం కళాశాలలు న్యాక్ గుర్తింపు పొందగా, 2028 నాటికి నూరుశాతం NAAC అక్రిడిటేషన్ సాధించేందుకు చురుకైన ప్రయత్నాలు జరుగుతున్నాయి. మూడు కొత్త కాలేజిలతో సహా 22 ప్రభుత్వ కళాశాలలకు స్వయం ప్రతిపత్తి హెూదా కల్పించారు.

## ఉపాధి కల్పనే లక్ష్యంగా డిజిటలైజేషన్‌పై దృష్టి

రాష్ట్రంలో ఉన్నత విద్య అభ్యసించిన విద్యార్థులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా డిజిటలైజేషన్‌ను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా రికార్డు సమయంలో ఇప్పటివరకు 98శాతం మంది విద్యార్థులకు అపార్ ఐడీలు ఇచ్చారు.డిజిటల్ కార్యక్రమాలపై వర్క్‌షాపులు నిర్వహించారు. 62.2 శాతం అకడమిక్ సర్టిఫికెట్లు డిజిలాకర్‌కి అప్‌లోడ్ చేయగా, నూరుశాతం పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. యూనివర్సిటీల్లో పరిశోధనను ప్రోత్సహించడానికి ఒక సమగ్ర ప్రణాళిక తయారు చేశారు. PM-USHA పథకం కింద ప్రారంభించిన 277.74కోట్ల పనులను త్వరగా పూర్తి చేసేలా ఆదేశాలు ఇచ్చారు.పూర్వోదయ పథకం కింద రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో అకడమిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బలోపేతం చేసేందుకు రూ.3,324 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు.రూసా కింద కడప, విశాఖపట్నం జిల్లాల్లో గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిలిపివేసిన మోడల్ డిగ్రీ కళాశాలల నిర్మాణ పనులు పూర్తిచేయగా, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి.

## వీసీల నియామకానికి ముమ్మర కసరత్తు

గతంలో రాజకీయాలకు నిలయంగా తయారైన యూనివర్సిటీలను సరస్వతీ నిలయాలుగా మార్చేందుకు పలు కీలక సంస్కరణలు చేపట్టారు. ఇందులో భాగంగా రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యావంతులను వైస్-చాన్స్‌లర్లుగా నియమించేందుకు నోటిఫికేషన్లు ఇచ్చి, సెర్చి కమిటీలను ఏర్పాటు చేశారు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి ఐఐటీ మద్రాసు సహకారంతో స్వయం ప్లస్ విధానాన్ని అమలుచేసేలా ఎంఓయు కుదుర్చుకున్నారు. రాష్ట్రంలోని వివిధ డిగ్రీకోర్సుల్లో అన్ని సెమిస్టర్లకు ఈ విధానం అమలు చేయనున్నారు. దీనిద్వారా విద్యతోపాటు ఆసక్తి ఉన్న రంగాల్లో నైపుణ్యశిక్షణ కూడా ఇస్తారు. రాష్ట్రంలోని ప్రముఖ పరిశ్రమల సహకారంతో విశ్వవిద్యాలయాల్లో ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఐదు అత్యుత్తమ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. రాబోయే 6 నెలల్లో అకడమిక్ రికార్డులను 85 శాతం డిజిటలైజేషన్‌ను సాధించడం, సమర్థ్ యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అన్ని యూనివర్సటీల్లో అమలు చేసేలా ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలో గత ప్రభుత్వహయాంలో భ్రష్టుపట్టిన ఉన్నత విద్యారంగాన్ని గాడిలో పెట్టేందుకు మంత్రి లోకేష్ చేపడుతున్న చర్యలపై విద్యావేత్తలు, తల్లిదండ్రులు, విద్యార్థుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# ఏపీ-టోయామా ఒప్పందం పునరుద్ధరణ




- రాష్ట్రంలో జపాన్ పెట్టుబడులకు ప్రత్యేక ప్రాధాన్యం
- డిజిటల్, ఔషధ తయారీ రంగంలో సహకారం
- పరస్పర విద్య, సాంస్కృతిక సంబంధాల పెంపే లక్ష్యం

అమరావతి(చైతన్యరథం): జపాన్‌లోని టోయామా ప్రాంతానికి చెందిన గవర్నర్ హచిరో నిట్టా నేతృత్వంలోని 14 మంది సభ్యుల బృందం ఇటీవల రాష్ట్రంలో పర్యటించింది. ఈ బృందం మంగళగిరి ఏపీఐఐసీలో ఇరుప్రాంతాల మధ్య ఒక కొత్త అవగాహన ఒప్పందంపై సంతకాలు చేసింది. 2015లో ప్రారంభమైన ఈ సహకార సంబంధాలను మరింత పటిష్టం చేసే దిశగా ఈ ఒప్పందం రూపొందించబడింది. ఈ అవగాహన ఒప్పందం అనంతరం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎస్.యువరాజ్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో 25కి పైగా జపాన్ కంపెనీలు ఒకే ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. భారతదేశంలోనే ఇది అతి పెద్ద జపనీస్ పారిశ్రామిక కేంద్రాలలో ఒకటని, ముఖ్యంగా ఔషధ తయారీ రంగంలో జపాన్ కంపెనీల పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. టోయామా గవర్నర్ నిట్టా మాట్లాడుతూ రాబోయే నాలుగేళ్ల పాటు తాను ఈ పదవిలో కొనసాగనున్నట్లు తెలిపారు. ఏపీలో ఒక జపనీస్ జెన్ గార్డెన్ ఏర్పాటు చేయడానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. విశ్వవిద్యాలయాల మధ్య సహకారం, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. పాఠశాల విద్యాశాఖ శాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు, ఔషధ తయారీ, రక్షణ రంగాల్లో ఉమ్మడి పని బృందాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అలాగే రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో జపనీస్ భాషా పాఠశాలలను ప్రారంభించే అంశంపై చర్చించారు. ఈ ఒప్పందంలోని అంశాల అమలును సమర్థవంతంగా పర్యవేక్షిం చేందుకు ఇరుపక్షాలు ప్రత్యేక కార్యనిర్వహణ బృందాన్ని ఏర్పాటు చేయనున్నాయి.

### ఒప్పందంలోని ముఖ్యాంశాలు

- వాణిజ్య, వ్యాపార రంగాలలో పరస్పర సహకారం
- సాంస్కృతిక సంబంధాల పెంపు
- విద్యార్థులు, పరిశోధకుల మధ్య అనుసంధాన కార్యక్రమాలు
- డిజిటల్ రంగంలో సాంకేతిక సహకారం
- ఔషధ తయారీ రంగంలో సహకారం

### 2015 నుంచి సాధించిన ప్రగతి

- ఇరు ప్రాంతాల మధ్య పలు పరస్పర పర్యటనలు
- సకుర సైన్స్ ద్వారా విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు
- టోయామాలో ఏపీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు
- ఔషధ తయారీ రంగంలో సంయుక్త చర్చా వేదికలు
- ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జపనీస్ భాషా కేంద్రం ఏర్పాటు

# సజ్జల గుడ్డి బెదిరింపులు!

అరాచకాలకు కేరాఫ్ అడ్రస్ జగన్ ముఠానే. చిన్నాన్న హంతకుల్ని కాపాడుతున్నారు. తల్లి, చెల్లిపై వికృత పోస్టులు పెట్టించారు. సెక్యూరిటీ తగ్గించి పరిటాల రవిని పిరికి పద్ధతుల్లో చంపించారు. ఇలా ఎన్నో.. ఎన్నెన్నో అరాచకాలు చేశారు. ఐదేళ్లపాటు టెర్రరిస్టు పరిపాలన సాగించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారు. ప్రజల ధన, మాన ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా చేశారు. అరాచకాల్ని, అడ్డమైన దోపిడీని కోర్టు బోనులో నిలబెట్టి కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాపాడుతుంది. ప్రజాస్వామ్య పరిరక్షణకు మాఫియాలకు, పొలిటికల్ టెర్రరిస్టులకు చుక్కలు చూపుతుంది. గుడ్డి బెదిరింపులకు గట్టిగా సమాధానం చెబుతుంది. ఆధారాలు లేకుండా చంద్రబాబుపై అక్రమకేసులు పెట్టి కోర్టుల్లో మొట్టికాయలు వేయించుకొన్నది జగనే కానీ, చంద్రబాబు కాదు. చంద్రబాబు ధైర్యంగా కోర్టుకు హాజరయ్యారు. తనవాదన చెప్పారు. జగన్ వందలాది కోర్టు వాయిదాలకు ఎందుకు హాజరుకాలేదు? ఇది పులి చేసే పనేనా? "మేము ఏదైనా చేయాలనుకొన్నా... తెరచాటు చేయం- మీకంటే బలంగా కొట్టగలిగే శక్తి వైసీపీకి వుంది. మేం కొట్టాలనుకుంటే పులి పంజా అంత గట్టిగా కొట్టగలం" అని సజ్జల రామకృష్ణారెడ్డి ఫ్యాక్షనిస్టు భాష మాట్లాడుతున్నాడు. బల్లాల దేవుడు బలంగా కొట్టి కొట్టి చివరకు బహుబలి ప్రజాబాహుళ్యం పదఘట్టనలలో ఏమయ్యాడు? 2024 ఎన్నికలో ఆంధ్రప్రదేశ్ ఓటర్లు కొట్టిన దెబ్బకు 11 సీట్లకే పరిమితమైనా వైసీపీల బుద్ధి మారలేదు. ఆత్మ విమర్శలేదు. చేసిన తప్పులు చేస్తూ తమను నమ్ముకొన్న కార్యకర్తలకు, నాయకులకు భవిష్యత్తు లేకుండా చేస్తున్నారు. మీరు చేసేవన్నీ తెరచాటు పనులే. కోడికత్తి, గులకరాయి, రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ తగలబెట్టడంలాంటి తెరచాటు పనులెన్నో! పులులు, ప్రజాస్వామ్యవాదులైతే వివేకానందరెడ్డిని తెరచాటున క్రూరంగా హత్య చేయించి, గొడ్డలివేటును గుండెపోటుగా! సాక్షిలో స్క్రోలింగ్స్ ఎందుకు ఇచ్చారు? ప్రతిపక్షనేతగా, సీఎంగా, కుటుంబపెద్దగా అన్ని విధాలా వైఫల్యం చెందింది జగనేగానీ కూటమి ప్రభుత్వం కాదు. జగన్ ప్రభుత్వం ఖజానాను దివాళా తీయించినా చంద్రబాబు తన అనుభవం, కఠోర కష్టంతో కూటమిపక్షాల తోడ్పాటుతో ఆరు నెలల్లోనే నాలుగు వందలకు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి ప్రజల అభిమానం చూరగొన్నది. బైటపడుతున్న కుంభకోణాల నుంచి డైవర్షన్ రాజకీయాలు చేయాల్సిన అవసరం జగన్‌దేగానీ చంద్రబాబుకు అవసరం లేదు. తమ అవలక్షణాల్ని ఎదుటివారికి అంటగట్టి.. చెప్పిన అబద్ధం వందసార్లు చెప్పడం జగన్ ముఠా నైజం. జగన్ ఐదేళ్ళ అరాచక, దోపిడీ పాలనపై ఆత్మవిమర్శ చేసుకొంటే మంచిది. అలాకాకుండా బెదిరింపులు, కుట్రలకు దిగితే వైకాపాగల్లంతే!



- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్



ముఖ్యమంత్రి సహాయ నిధికి విజయవాడ పటమట లంక వాకర్స్ క్లబ్ అసోసియేషన్ రూ.5లక్షల విరాళం అందించింది. సచివాలయంలో సీఎం చంద్రబాబుని వాకర్స్ క్లబ్ సభ్యులు గద్దం బుచ్చారావు, మన్నెం శ్రీనివాసరావు, కడియాల మురళీకృష్ణ, ద్రోణవల్లి సుధాకర్, కాట్రగడ్డ రామకోటేశ్వరరావు, కంచర్ల కోటేశ్వరరావు, ధూళిపాళ్ళ కృష్ణమూర్తిలు కలిసి చెక్కు అందచేశారు.

# జీఐజీజీకి సహకరించండి
# కెపాసిటీ బిల్డింగ్ కమిషన్‌తో సీఎం భేటీ

## 'ఎక్స్' పోస్టులో వెల్లడించిన చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): అమరావతిలో గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ ఏర్పాటుకు సహకరించాలని కెపాసిటీ బిల్డింగ్ కమిషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. మంగళవారం సచివాలంలో కమిషన్ ఛైర్మన్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి.. ప్రభుత్వ విధానాలు, గుడ్ గవర్నెన్స్ దిశగా అనుసరిస్తున్న అంశాలను వివరించారు. సమావేశ సారాంశాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ట్వీట్ చేశారు. 'జ్ఞానంతో నడిచే ఆర్థిక వ్యవస్థలో తాజా నైపుణ్యాలతో ఎప్పటికప్పుడు సర్వసన్నద్ధం కావడం చాలా కీలకం. ఆంధ్రప్రదేశ్‌లో పాలనా సామర్థ్యాన్ని పెంపొందించే మా ప్రయత్నాలలో భాగంగా సామర్థ్య నిర్మాణ కమిషన్ నుంచి శిక్షణా విధాన సిఫార్సులను ఆమోదించినందుకు సంతోషిస్తున్నాను. పరివర్తనాత్మక సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలను నడపడానికి అమరావతిలో 'గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్'ని స్థాపించడానికి ఈ సిఫార్సులు పునాదిగా ఉపయోగపడతాయి.

మిషన్ కర్మయోగి వంటి కీలక కార్యక్రమాలు, సమగ్ర నైపుణ్య జనాభా గణన ద్వారా మార్గనిర్దేశం చేయబడిన లక్ష్య నైపుణ్య అభివృద్ధికి ఏఐవంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, వ్యవసాయం, విద్య మరియు ఆరోగ్యంవంటి కీలక విభాగాలకు ఉపకరిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్పాదకత మరియు సామర్థ్యాన్ని పెంపొందించడానికి వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాలు సహా వినూత్న వర్క్ స్పేస్ సొల్యూషన్లను అన్వేషిస్తోంది.

అందులో భాగంగా మంగళవారం అమరావతిలో కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ (సీబీసీ) ఛైర్మన్ ఆదిల్ జైనుల్‌భాయ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో సమావేశమయ్యాను. అమరావతిలో గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ ఏర్పాటుకు సహకరించాలని కోరాను' అని ముఖ్యమంత్రి చంద్రబాబు తన 'ఎక్స్' వేదికపై పోస్టు పెట్టారు.

## క్రైస్తవ సోదరులకు మంత్రుల
# క్రిస్మస్ శుభాకాంక్షలు



అమరావతి (చైతన్యరథం): క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, త్యాగానికి ప్రతీకైన ఏసుక్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయమన్నారు. ప్రేమ, శాంతి, దయాగుణాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి 'ఏసు క్రీస్తు' అని, ప్రతీ ఒక్కరూ ప్రేమ, దయాగుణాన్ని కలిగి ఉండాలన్నారు. త్యాగానికి నిలువెత్తు నిదర్శనం క్రీస్తు జీవితమని, ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ శాంతి మార్గాన్ని అనుసరించడమే అసలైన క్రిస్మస్ అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమతత్వాన్ని పెంపొందించుకోవాలి. ఈర్ష్యా ద్వేషాలను వీడి... అందరి సంతోషాన్ని పండుగగా మార్చుకోవాలి. పేదల పట్ల దయ, ధర్మాన్ని నమ్మిన వారికి దేవుడి ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయి. మైనార్టీ సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా నిలుస్తాం. గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నుండి ఇప్పుడిప్పుడే రాష్ట్రం కోలుకుంటోంది. పేదరికం లేని సమాజాన్ని స్థాపించేలా ఆ ప్రభువు కరుణ రాష్ట్రంపై ఉండాలి. క్రైస్తవులకు మెరుగైన సంక్షేమం అందించి వారి పురోగతికి ప్రభుత్వం అండగా ఉంటుంది. క్రైస్తవ సోదర, సోదరీమణులందరూ క్రిస్మస్ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా జరుపుకోవాలని మంత్రులు ఆకాంక్షించారు.

# రాష్ట్రంలో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ

## - బీపీసీఎల్ బోర్డు తీర్మానం
## - రూ. 6,100 కోట్లతో ప్రీ ప్రాజెక్ట్ పనులు

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత రాష్ట్రానికి పరిశ్రమలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) రూ. 6100 కోట్ల రూపాయిలతో గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీతోపాటు పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ప్రీ ప్రాజెక్ట్ పనులు చేపట్టేందుకు నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం జరిగిన బోర్డ్ మీటింగ్‌లో తీర్మానం చేసినట్లు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ స్పష్టం చేసింది. ఈ తీర్మానం వివరాలు తెలియజేస్తూ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు సైతం బీపీసీఎల్ లేఖ రాసింది.

ఆంధ్రప్రదేశ్ తీరంలో మొత్తం రూ. 80 వేల కోట్ల రూపాయలతో చేపట్టే గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ ప్రాజెక్ట్ తొలిదశలో రూ.6100 కోట్లతో ప్రీ ప్రాజెక్ట్ పనులు ప్రారంభిస్తున్నట్లు బీపీసీఎల్ పేర్కొంది. అందులో భాగంగా ప్రాథమిక అధ్యయనం, భూమి గుర్తింపు, సేకరణ, ఫీజుబులిటీ రిపోర్టు, పర్యావరణ ప్రభావం, తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని పనులు చేపడుతున్నామని బీపీసీఎల్ వివరణ ఇచ్చింది. ఇక ఇంజనీరింగ్ ప్యాకేజీతోపాటు డిజైన్లు సైతం పరిశీలిస్తున్నామని బీపీసీఎల్ స్పష్టం చేసింది.

## శ్రీవారి భక్తులకు
# మెరుగైన వసతులు.. నాణ్యమైన ఆహారం

- జనతా క్యాంటీన్ల నిర్వహణకు ఆమోదం
- దేశంలోని ప్రముఖ సంస్థలకు నిర్వహణ బాధ్యతలు
- అన్న ప్రసాదాల తయారీలో కాంట్రాక్టు సిబ్బంది
- ఆహార పదార్థాల తనిఖీకి ఫుడ్ సెఫ్టీ విభాగం
- ఇక ఫీడ్ బ్యాక్ మేనేజ్‌మెంట్ సిస్టం ఏర్పాటు
- స్విమ్స్‌కు జాతీయ హెూదాకు కేంద్రానికి సిఫార్సు
- దేశంలోని ప్రముఖ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం
- టీటీడీ పాలక మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు



తిరుమల(చైతన్యరథం): టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు అధ్యక్షతన మంగళవారం ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు, జేఈవోలు గౌతమి, వీర బ్రహ్మం, సీవీఎస్‌వో శ్రీధర్ పాల్గొన్న ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు టీటీడీ ఆలయాలు, ఆస్తుల GLOBAL EXPANSION కోసం అవసరమైన సూచనలకు నిపుణులతో కమిటీ ఏర్పాటుకు ఆమోదించారు.ఈకమిటీ ఇచ్చే రిపోర్టు ప్రకారం తదుపరి చర్యలు తీసుకునేందుకు నిర్ణయించారు.

- ముఖ్యమంత్రి సూచనల మేరకు దేశంలోని ప్రముఖ ప్రాంతాల్లో వేంకటేశ్వరస్వామి వారి ఆలయాలు నిర్మించేందుకు కమిటీ ఏర్పాటుకు ఆమోదం

- స్విమ్స్ ఆసుపత్రిలో రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు జాతీయ హెూదా కోసం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయం

- కాలినడక భక్తులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించేందుకు అవసరమైన సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది, అత్యాధునిక వైద్య పరికరాల ఏర్పాటుకు ఆమోదం

- భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఫీడ్ బ్యాక్ మేనేజ్‌మెంట్ సిస్టం ఏర్పాటుకు నిర్ణయం..ఏపీ డిజిటల్ కార్పొరేషన్ సహకారంతో భక్తుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని నిర్ణయం

-తిరుమలలో బిగ్ జనతా క్యాంటీన్ల నిర్వహణ,మరింత నాణ్యంగా ఆహార పదార్థాలు తయారు చేసేందుకు దేశంలోని ప్రముఖ సంస్థలకు క్యాంటీన్ల నిర్వహణ.. లైసెన్సుల జారీలో నూతన విధానం అమలుకు ఆమోదం

- తిరుమల అన్నప్రసాద విభాగంలో మరింత నాణ్యంగా అన్నప్రసాదాలు అందించేందుకు SLSMPC ద్వారా కాంట్రాక్ట్ ప్రాతిపదికన వివిధ విభాగాలలో 258 మంది సిబ్బందిని తీసుకునేందుకు ఆమోదం

- కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహిస్తున్న సాంప్రదాయ పాఠశాలకు ఎస్వీ విద్యాదాన ట్రస్టు నుంచి రూ.2 కోట్లు ఆర్థిక సాయం చేసేందుకు ఆమోదం

- శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల ఆరోగ్యందృష్ట్యా ఆహార పదార్థాలను తనిఖీ చేసేందుకు టీటీడీలో ఫుడ్ సెఫ్టీ విభాగం ఏర్పాటుతోపాటు అందుకు అనుగుణంగా సీనియర్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పోస్టును SLSMPC కార్పొరేషన్ ద్వారా భర్తీ చేసేందుకు ఆమోదం

- శ్రీవారి దర్శనానికి సర్వదర్శనం క్యూలైన్లలో వేచి ఉండే భక్తుల సౌకర్యార్థం ఆల్వార్ ట్యాంక్ విశ్రాంతి భవనాల నుంచి బాటగంగమ్మ సర్కిల్ మధ్యలో రూ.3.36 కోట్లతో ఆరు టాయిలెట్ బ్లాక్స్ నిర్మించేందుకు ఆమోదం

- ఒంటిమిట్ట కోదండ రామాలయంలో విమాన గోపురానికి రూ.43లక్షలతో బంగారు కలశం ఏర్పాటుకు నిర్ణయం

- ముంబాయిలో పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణానికి స్థానిక సిడ్కో కేటాయించిన 3.60 ఎకరాల స్థలానికి నిర్ణయించిన రూ.20కోట్లకు పైగా ఉన్న లీజు ధరను తగ్గించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయం

చైతన్యరథం

# రైతు కోసం..
# ముళ్ల కిరీటం మోస్తా

- ఎప్పటికీ రైతు గెలుపే నా గెలుపు
- సీఎం సంకల్పం అర్థం చేసుకుని ముందుకెళ్తా
- అగ్రి మిషన్ వైస్ ఛైర్మన్ మర్రెడ్డి స్పష్టీకరణ
- వ్యవసాయంపై సీఎం చంద్రబాబుది ప్రత్యేక శ్రద్ధ
- అప్సంకు మర్రెడ్డి సేవలు అవసరం: మంత్రి నిమ్మల
- రైతు కోసం మర్రెడ్డి పోరాటం వృధాకాలేదు: సవిత
- మర్రెడ్డి సేవలు మరింత విస్తృతం: కొల్లు రవీంద్ర
- సీఎం చంద్రబాబు విజనరీ నిర్ణయం: మనోహర్
- అగ్రి మిషన్ వైస్ ఛైర్మన్‌గా మర్రెడ్డి బాధ్యతల స్వీకారం
- అట్టహాసంగా సాగిన బాధ్యతల స్వీకార కార్యక్రమం



అమరావతి, డిసెంబర్ 24: అందరూ కిరీటంలా భావిస్తున్న అగ్రి మిషన్ ఛైర్మన్ పదవి ముళ్ల కిరీటంలాంటిదని, ఎలాంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందో తనకు తెలుసునని మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి సత్సంకల్పాన్ని నెరవేర్చడానికి, రైతు శ్రేయస్సు సాధనకు ఎలాంటి సమస్యలను అధిగమించడానికైనా సిద్ధమేనని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్న వ్యవసాయ పురోగతిలో నావంతు బాధ్యత నిర్వర్తించి ప్రజామోదం పొందేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం మేరకు అగ్రి మిషన్ వైస్ ఛైర్మన్‌గా నియమితులైన మర్రెడి శ్రీనివాస రెడ్డి మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. తాడేపల్లి సీఎస్సార్ కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ, పార్టీ పెద్దలు, అధికార్లు, రాష్ట్రవ్యాప్తంగా తెలుగు రైతు ప్రతినిధులు, శ్రేణులు పెద్దఎత్తున హాజరయ్యారు. కార్యక్రమంలో తొలుత మర్రెడ్డి అప్సం వైస్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తూ.. 'ముఖ్యమంత్రి అప్పగించిన బాధ్యతల నిర్వహణలో ప్రజల మన్ననలు పొందుతాననే విశ్వాసం ఉంది. రైతుల గెలుపే నా గెలుపు. ఏ పరిస్థితుల్లోనైనా సరే రైతులను ఆదుకుంటాను. టీడీపీలో కష్టపడినవారికి ఫలితం దక్కుతుందని నా విషయంలో రూఢీ అయింది. పార్టీ కోసం కష్టపడ్డవాళ్లను చంద్రబాబు విస్మరించరన్న విషయం అనేకమంది విషయంలో రుజువైంది. ఏ సంకల్పాన్ని దృష్టిలో పెట్టుకుని ఏ ఉద్దేశంతో నాకు ఈ బాధ్యతలు అప్పగించారో నాకు తెలుసు. ఆ సంకల్పాన్ని నెరవేర్చి రైతుకు మరింత సేవ చేస్తా. రాబోయే రోజుల్లో రైతులకు మరిన్ని సేవలందించేందుకు పదవిని వినియోగిస్తా. రైతును రాజును చేద్దాం. డ్రైవర్ ప్రయాణీకులను క్షేమంగా గమ్యస్థానాన్ని చేరిస్తే ఎంత ఆనందం కలుగుతుందో.. సేవలు చేసి వారిని ఉన్నత స్థానానికి తీసుకెళ్తే నాకు అంత ఆనందం కలుగుతుంది. మంచి పనులు చేస్తే మరిన్ని అవకాశాలొస్తాయి. డ్రైవర్ సురక్షితంగా ప్రయాణీకులను గమ్యస్థానానికి చేర్చనప్పుడు.. నీ సేవలు చాలు, దిగిపో అంటారు. అలాంటి పరిస్థితులు తెచ్చుకోను, ఎవరూ తెచ్చుకోవద్దు' అని మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యానించారు.

కార్యక్రమంలో జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. క్రమశిక్షణతో కష్టించి పనిచేసేవారికి తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని చెప్పడానికి మర్రెడ్డి శ్రీనివాస రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ (అప్సమ్) వైస్ ఛైర్మన్ పదవి ఇవ్వడమే ఉదాహరణ అని రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. 'ఐదేళ్లపాటు రైతులపై వైసీపీ నిరంకుశ, నియంతృత్వ పాలన సాగింది. ఆ సమయంలో అవిశ్రాంత పోరాటం చేసిన మర్రెడ్డి శ్రీనివాసరెడ్డికి అగ్రి మిషన్ వైస్ ఛైర్మన్ పదవి రావడం రైతులందరికి సంతోషదాయకం. రాష్ట్ర విభజనకు ముందు ఐటీ, సైబరాబాద్ ద్వారా అత్యధిక ఆదాయం రాష్ట్రానికి వచ్చేది. రాష్ట్ర విభజన తరువాత కొత్తగా ఏర్పడిన నవ్యాంధ్రప్రదేశ్‌కు ఆర్థిక ఇబ్బందులు తప్పలేదు. నవ్యాంధ్ర అభివృద్ధి జరగాలంటే వ్యవసాయమే అత్యంత కీలకమని చంద్రబాబు గ్రహించారు. వ్యవసాయ సంరక్షణకు సాహసోపేత నిర్ణయాలే తీసుకున్నారు. చంద్రబాబు సారథ్యంలో ఐదేళ్లపాటు రాష్ట్రంలో రైతు పాలన సాగిన విషయం అందరికీ తెలిసిందే. ఆ ఐదేళ్లలోనే 72శాతం పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసిన ఘనత చంద్రబాబుది. ఆ సమయంలో రైతులకు హెక్టారుకు 20 వేల చొప్పున ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారు. తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీని 15 వేలకు కుదించింది. రైతుకు ఇన్సూరెన్స్ ఆక్సిజన్ లాంటిది. వైసీపీ ప్రభుత్వం రైతులకు ఇన్సూరెన్స్ దగా చేసింది. ఆ సమయంలో చంద్రబాబు అసెంబ్లీలో కిందకూర్చొని నిరసన తెలిపితే.. ఆరోజు రాత్రి 11 గంటలకు వైసీపీ ప్రభుత్వం ఇన్సూరెన్స్ కట్టింది. అదీ వైసీపీ హయాంలో రైతులపట్ల సాగిన నిర్లక్ష్యం. వైసీపీ దౌర్భాగ్య పాలనను ఛీకొట్టిన ప్రజలు.. 2024లో కూటమి ప్రభుత్వానికి ఘనవిజయాన్నిచ్చారు. మంచి ప్రభుత్వంలో రైతుకు మంచి రోజులొచ్చాయి. రైతు శ్రేయస్సు, వ్యవసాయ సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక బడ్జెట్, ప్రత్యేక పాలసీలనే రూపొందిస్తుండటం చూస్తున్నాం.

చంద్రబాబు నాయకత్వంలో తెలుగు రైతు అధ్యక్షునిగా మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి.. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకూ ప్రతి జిల్లా, ప్రతి ప్రాంతం తిరుగుతూ రైతాంగానికి బాసటగా నిలిచారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇన్‌పుట్ సబ్సిడీని 16 వేల నుంచి హెక్టారుకు 25 వేల రూపాయలు చంద్రబాబు పెంచారు. పడకేసిన పోలవరాన్ని 2027 డిసెంబర్‌కల్లా పూర్తిచేసి గోదావరి వరద జలాలు అటు ఉత్తరాంధ్రకు, ఇటు రాయలసీమకు తీసుకెళ్లాలనే ఆలోచనతో ఉన్నారు. వ్యవసాయంపై బాగా అవగాహన ఉన్న మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్‌గా నియమించడం రైతులకు పెద్దఎత్తున జరగబోయే మేలుకు సంకేతం. ఆయన అనుభవాన్ని ప్రభుత్వం వాడుకొని రైతులను రక్షించడంలో ముందుకెళ్తుంది. వ్యవసాయాన్ని కాపాడుకుంటాం. రాష్ట్రంలో రైతు పాలన సాగుతోందని నిరూపించుకుంటాం' అన్నారు.

బీసీ సంక్షేమ మంత్రి సవిత మాట్లాడుతూ.. -రైతుల కోసం శ్రీనివాసరెడ్డి సాగించిన పోరాటాలు చిన్నవేం కాదు. పోలీసులు కేసులు పెడుతున్నా అదరం, బెదరం, చెదరం అంటూ తెలుగుదేశం జెండా ఎత్తిన రైతులు ఎన్ని కష్టాలొచ్చినా దించరని ముందుకు వెళ్లారు. అహర్నిశలు వైసీపీ నిరంకుశ పాలనపై పోరాడారు. అన్న నందమూరి తారక రామారావు రైతాంగానికి ఒక గుర్తింపును తీసుకొచ్చారు. ఆయన స్ఫూర్తితో చంద్రబాబునాయుడు ముందుకు సాగారు. రాష్ట్రం విడిపోయినప్పుడు కూర్చోవడానికి కుర్చీ లేకున్నా రైతాంగానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం తెలుగుదేశం. తాగునీరు, సాగునీరు అందించారు. రైతు బిడ్డలు బాగుండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు రైతులకు అందించారు. రైతులకు పెట్టుబడి సాయం అందజేయడం జరిగింది. అలాగే రుణమాఫీ చేశారు. డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చారు. నాణ్యమైన ఎరువులిచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించారు. వాన మబ్బుల కోసం ఎదురుచూస్తూ తట్టా బుట్టా నెత్తిన పెట్టుకొని ఇతర రాష్ట్రాలకు తరలిపోయే సమయంలో చంద్రబాబు 2014-19లో ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేసి అపర భగీరథుడయ్యారు. రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తెచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. జగన్ 'ఒక్క ఛాన్స్' తీసుకుని అన్ని రంగాలను భూస్థాపితం చేశాడు. నా రైతన్నలు అని ప్రేమ నటిస్తూనే.. 63 శాతం వ్యవసాయంపై ఆధారపడిన రాష్ట్ర రైతాంగాన్ని పాతాళంలోకి తొక్కాడు. కరెంటు ఛార్జీలు పెంచనని చెప్పి 8సార్లు పెంచాడు. మోటార్లకు మీటర్లు బిగించి రైతులకు దగా చేశాడు. అవినీతితో రాష్ట్రాన్ని దోచుకొని దాచుకున్న ఘనుడు జగన్. జగన్ పాలనలో డ్రిప్ ఇరిగేషన్ లేదు. స్ప్రికర్లు లేవు. నాణ్యమైన విత్తనాలు లేవు. వైసీపీ హయాంలో అనేకమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. చంద్రబాబు వస్తేగాని రాష్ట్రం బాగుపడదని గ్రహించి మూకుమ్మడిగా బడుగు, బలహీన వర్గాలు, విద్యావంతులు అందరూ ఏకమై ఎన్డీయే ప్రభుత్వానికి సంపూర్ణ మెజార్టీ నిచ్చాయి. కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రం పరుగులు పెడుతోంది. ఇలాంటి సమయంలో వ్యవసాయంపై సంపూర్ణమైన అవగాహనవున్న మర్రెడ్డిని అగ్రి మిషన్ వైస్‌గా నియమించడం గొప్ప విషయం. మర్రెడ్డికి చంద్రబాబు మరింత బాధ్యతలు పెంచారు. అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం మొత్తం పనిచేస్తుంది. రాష్ట్రానికి, రైతుకు మంచి రోజులు వచ్చినట్టే' అన్నారు.

గనులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ఐదేళ్లపాటు రైతుల పక్షాన పోరాటాలు చేసిన గొప్ప నాయకుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో మర్రెడ్డిని అగ్రి మిషన్ వైస్ ఛైర్మన్‌గా నియమించటంతోనే అర్థం చేసుకోవచ్చన్నారు. అగ్రి మిషన్‌తో వ్యవసాయ, ఇరిగేషన్, రెవెన్యూ, విద్యుత్‌లాంటి కీలక శాఖలు అనుసంధానమై ఉంటాయని, ఆయా శాఖల సహకారంతో అగ్రి మిషన్ అద్భుత ఫలితాలు సాధిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం పోలవరాన్ని నాశనం చేస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోలవరం పనులు శరవేగమయ్యాయన్నారు. గ్రామాల్లోని కాలువల మరమ్మతులకై గ్రామ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ఏకగ్రీవంగా 100 శాతం కమిటీలు ఏర్పాటు చేసుకున్న ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. ప్రజలు ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతామన్నారు. మర్రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర రైతాంగానికి తప్పక న్యాయం జరుగుతుందని, ఆయన పోరాటాలను గుర్తించి సీఎం చంద్రబాబు సముచిత స్థానం కల్పించారని అభినందించారు.

పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. 'రైతులు ఎదుర్కొ న్న సమస్యలు, మిల్లర్స్‌తో ధాన్యం కొనుగోలు విష యంలో కొత్త సంస్కరణలు తీసుకొద్దామనే ఆలోచన తో మర్రెడ్డి శ్రీనివాసులును కలవగా ఆయన అనేక సూచనలు, సలహాలిచ్చారు. ఆయనకు రైతులపట్ల అభిమానం అధికం. చేసే ప్రతి కార్యక్రమం రైతులకు ఉపయోగపడాలనేది చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల ఉద్దేశం. అలాగే మర్రెడ్డి ఆలోచన. భవిష్యత్తులో చేపట్టే ప్రతి కార్యక్రమం రైతులకు ఉపయోగపడేలా ఉంటుంది. గత వైసీపీ ప్రభుత్వం రూ.16,074 వేల కోట్ల బకాయిలు రైతులకు ఎగ్గొట్టింది. రాష్ట్రం కష్టాల్లో ఉన్నా, చంద్రబాబు వారికి సహాయాన్ని అందించారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎప్పుడూలేని విధంగా 48 గంటల్లో డబ్బు జమ చేస్తున్నారు. రూ.5,300 కోట్ల ధాన్యం కొనుగోలు అద్భుతం. ప్రభుత్వ విజయాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలి. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందాలి. ఇది మంచి ప్రభుత్వమనే నమ్మకాన్ని కలిగించాలి. ప్రభుత్వ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మర్రెడ్డి విజయం సాధించాలని మనోహర్ ఆకాంక్షించారు.



# నాపరాయి పరిశ్రమను కాపాడండి



- నిబంధనల కారణంగా తీవ్రంగా నష్టపోతున్నాం
- ఐదేళ్లుగా పరిశ్రమలు తీవ్ర నష్టాల్లో నడుస్తున్నాయి
- అక్రమ రవాణా విషయంలో కఠిన చర్యలు తీసుకోండి
- మంత్రి కొల్లు రవీంద్రకు కడప జిల్లా నాపరాయి క్వారీ నిర్వాహకుల వినతి

అమరావతి (చైతన్యరథం): ప్రపంచ ప్రసిద్ధి చెందిన నాపరాయి పరిశ్రమను ఆదుకోవాలంటూ రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్రకు కడప జిల్లాకు చెందిన నాపరాయి క్వారీ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో కలిసి మంగళవారం మంత్రి కొల్లు రవీంద్ర వద్దకు వచ్చిన క్వారీల నిర్వాహకులు తమ సమస్యలను విన్నవించుకున్నారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ విధానాలతో నాపరాయి పరిశ్రమ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందన్నారు. రాయల్టీ చెల్లింపులకు క్వారీ యజమానులు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. బనగానపల్లె నియోజకవర్గం, ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో నాపరాతి గనులకు సంబంధించి స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఈ సందర్భంగా వివరించారు. కన్సిడరేషన్ ఫీజుల కారణంగా గనుల యజమానులు, కార్మికులు రోడ్డున పడే పరిస్థితి తలెత్తిందన్నారు. సమస్యను పరిష్క రించాలని కోరుతూ మంత్రి కొల్లు రవీంద్రకు నాపరాయి క్వారీల నిర్వాహకులతో కలిసి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వినతిపత్రం అందించారు.

నాపరాయి క్వారీ యజమానులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. ఆర్థికంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యేక దృష్టితో చూసి పరిష్కరిస్తామన్నారు. ఉన్నతాధికారులతో చర్చించి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. పర్యావరణ అనుమతుల విషయంలో కూడా సానుకూలమైన నిర్ణయం వెలువడేలా చూస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. సమావేశంలో గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, గనుల శాఖ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# మొక్కలు నాటి ప్రకృతితో మమేకమవుదాం

## - మంత్రి సవిత పిలుపు

విజయవాడ (చైతన్యరథం): చెట్లు పెంచుతూ, సేంద్రియ సాగు చేస్తూ ప్రకృతితో మమేకమవుదామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత పిలుపు ఇచ్చారు. నగరంలోని మొగల్రాజపురంలో ఈ నెల 21 నుంచి ప్రారంభమైన ఏపీ ఫ్లవర్ షోను మంత్రి సవిత మంగళవారం సందర్శించారు. ఫ్లవర్ షో లో ఏర్పాటు చేసిన 70 స్టాళ్లను మంత్రి తిలకించారు. ప్రతి స్టాల్ దగ్గరకెళ్లి మొక్కలు, వాటి రకాలను అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్లను కూడా మంత్రి సందర్శించి ఏయే ప్రాంతాల నుంచి వచ్చారు...అమ్మకాలు ఏ మేర జరుగుతున్నాయా.. అని స్టాళ్ల యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పలు మొక్కలు, సేంద్రియ ఆహార ఉత్పత్తులను కొనుగోలు చేశారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. మొక్కలు కంటికి ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయన్నారు. విజయవాడలో వరుసగా ఐదు పర్యాయాలు ఫ్లవర్ షోలు ఏర్పాటు చేసిన నిర్వాహకుడు గరిమెళ్ల జానకీరామ్‌ను అభినందించారు. ప్రస్తుతం పెరుగుతున్న కాలుష్యం నేపథ్యంలో మొక్కల పెంపకం ఎంతో



అవసరమన్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్‌తో ఉష్ణోగ్రతలు పెరిగిపోయి వాతావరణం వేడెక్కుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. గత వేసవిలో నమోదైన ఉష్ణోగ్రతలే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పచ్చని చెట్లతోనే పచ్చని జీవితాలు సాధ్యమవుతాయన్నారు. పురుగుల మందులు, ఎరువుల స్థానంలో సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. సేంద్రియ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన జీవనం లభిస్తుందన్నారు. వివిధ రకాల మొక్కల స్టాళ్లను గుంటూరు, భీమవరం, కాకినాడ, బాపట్ల, కడియంతో పాటు తమిళనాడు, తెలంగాణా, కర్నాటక, మహారాష్ట్రకు చెందిన వారు కూడా ఏర్పాటు చేశారన్నారు. నగర వాసులు ఫ్లవర్ షోను సందర్శించి మొక్కలు, సేంద్రియ ఉత్పత్తులు కొనుగోలు చేయాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. అంతకుముందు ఫ్లవర్ షో సందర్శనకు వచ్చిన మంత్రి సవితకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

# పటిష్ఠంగా క్రైమ్, క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్

- సాఫ్ట్‌వేర్, భద్రతా పరికరాలు కొనుగోలు చేయాలి
- ప్రాజెక్టు అమలు ప్రణాళికను కేంద్రానికి పంపించాలి
- పోలీసుశాఖకు సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్కు సిస్టమ్ (సీసీటీఎన్ఎస్)ను పటిష్టంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీసుశాఖ అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశించారు.మంగళవారం రాష్ట్ర సచివాలయంలో క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టమ్, ఇంటర్ ఆపరెబల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్(ఐసీజేఎస్)లకు సంబంధించిన రాష్ట్రస్థాయి అపెక్స్ కమిటీ సమావేశాలు సీఎస్ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీటీఎన్ఎస్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వ నియ మ నిబంధనలు, మార్గదర్శకాలకు లోబడి అవసరమైన సాఫ్ట్‌వేర్ పరికరాలు, ఇతర భద్ర తాపరమైన పరికరాలను కొనుగోలు చేయాలని పోలీసుశాఖను ఆదేశించారు. అంతేకా కుండా వాటిని ప్రొక్యూర్ చేసే ముందు సాంకేతిక కమిటీ పరిశీలన చేశాక వారి సూచనలకు లోబడి మాత్రమే వాటిని సమకూర్చుకోవాలని స్పష్టం చేశారు. వచ్చే జనవరి 31న సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం జరగనుందని, అందులో సీసీటీఎన్ఎస్ అమలు, దానికి కేంద్రం నుంచి కావాల్సిన తోడ్పాటు తదితర అంశాలపై రాష్ట్రం తరపున ప్రస్తావిద్దామని డీజీపీ, ఇతర పోలీస్ ఉన్నతాధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్టు అమలుకు సంబంధించిన రాష్ట్ర కార్యాచరణ ప్రణాళికను కేంద్రానికి పంపాలని సూచించారు. ఈ ప్రాజెక్టు అమలులో కేంద్ర హోంశాఖ నియమ నిబంధనలు, మార్గదర్శకాలను తూచ తప్పక పాటించాలని స్పష్టం చేశారు. అంతకుముందు సీసీటీఎన్ఎస్ నోడల్ అధికారి, విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీసీటీఎన్ఎస్, ఐసీజేఎస్ ప్రాజెక్టుల అమలు గురించి వివరించారు. సీసీటీఎన్ఎస్, ఐసీజే ఎస్ ప్రాజెక్టుల అమలుకు సంబంధించి రాష్ట్రంనుంచి రూ.238 కోట్ల అంచనాతో కేంద్ర హోం మంత్రిత్వశాఖకు కార్యాచరణ ప్రణాళికను సమర్పించగా రూ.88 కోట్లు మంజూరు అయ్యాయని ఈ నిధులతో వివిధ భద్రతాపరమైన, సాంకేతిక, సాఫ్ట్‌వేర్ సంబంధిత పరికరాలను సమకూర్చుకోవడం జరుగుతుందని వివరించారు. సీసీటీఎన్ఎస్ ప్రాజెక్టు ఏపీలో 2012 లో ప్రారంభమైందని, ఆ ప్రాజెక్టు ద్వారా వివిధ ప్రభుత్వ శాఖలు, ఏజెన్సీ లకు డేటా షేరింగ్ జరుగుతుందని తెలిపారు. సీసీటీఎన్ఎస్ ద్వారా స్టేట్ డేటా బేస్‌ను నేషనల్ డేటా సెంటర్‌తో అనుసంధానించి భద్రపర్చడం, ఎఫ్ఐఆర్,చార్జిషీట్లు, కోర్టు డాక్యుమెంట్లు, అరెస్టు రికార్డులు వంటివి సీసీటీఎన్ఎస్‌లో ఎంట్రీ చేయడం, రియల్ టైం అప్‌డేట్స్ వంటివి నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అంతేగాక యాంటిసిడెంట్ వెరిఫికేషన్, జాబ్ వెరిఫికేషన్, పాస్‌పోర్టు వెరిఫికేషన్,తరచూనేరాలకు పాల్పడే వారిని గుర్తించడం, గుర్తుతెలియని శవాలతో మిస్సింగ్ వ్యక్తులతో పోల్చి చూడడం, క్రైమ్ అండ్‌క్రిమినల్ అనలటిక్స్,ఏపీ కాప్స్ మొబైల్ యాప్ ద్వారా ఆన్‌స్పాట్ యాంటిసిడెంట్ వెరిఫికేషన్, రోడ్డు ప్రమాదాలకు కారణమైన బ్లాక్ స్పాట్లను గుర్తించడం వంటివి ఈ సీసీటీఎన్ఎస్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని వివరించారు.

### సీసీటీఎన్ఎస్ అమలు ఉద్దేశం

కాగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అమలు చేసే క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టమ్ ప్రాజెక్టు అమలుకు సంబంధించి రాష్ట్రస్థాయిలో సీఎస్ అధ్యక్షుడిగా డీజీపీ, హోం శాఖ ముఖ్య కార్యదర్శులు కో-చైర్మన్లుగా, ఆర్థిక,ఐటీ శాఖల కార్యదర్శులు, అదనపు డీజీ సీఐడీ, అదనపు డీజీ టెక్నికల్ సర్వీసెస్, సీసీటీఎన్ఎస్ ప్రాజెక్టు ఐజీ, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, ఎన్ఐసీ, బీఎస్ఎన్ఎల్ విభాగాల ప్రతినిధులు సభ్యులుగా రాష్ట్రస్థాయిలో అపెక్స్ కమిటీ పని చేస్తుంది. ఈ కమిటీ ప్రధానంగా ఈ ప్రాజెక్టు ప్రగతి, నిధుల వినియోగం, పాలసీ విధానాలు, మార్గదర్శకాలు అమలు,నిధుల వినియోగానికి తగిన ఆమోదం ఇవ్వడం అంశాలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంది. అదేవిధంగా డీజీపీ అధ్యక్షతన అదనపు డీజీపీ సీఐడీ కో-చైర్మన్‌గా, సీసీటీఎన్ఎస్ ప్రాజెక్టు నోడల్ అధికారైన ఐజీ, అదనపు డీజీలు టెక్నికల్ సర్వీసెస్, పీఅండ్ఎల్, హోం, ఆర్థిక శాఖల స్పెషల్ సెక్ర టరీలు, ఆర్థిక, ఐటీ శాఖల కార్యదర్శులు, ఎన్‌సీఆర్‌బీ, ఎన్ఐసీ, స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ ప్రతినిధులు సభ్యులుగా రాష్ట్రస్థాయిలో స్టేట్‌ఎంపవర్డ్ కమిటీ పనిచేస్తుంది. ఈ కమిటీ ప్రధానంగా కాంపొనెంట్ వారీగా నిధులు కేటాయింపు, బిజినెస్ ప్రాసెస్ రీ ఇంజనీరింగ్‌కు సంబంధించిన అనుమతులు, ప్రాజెక్టు ప్రగతి సమీక్ష, తగిన శిక్షణ కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లు తదితర అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంది. ఈ సమావేశంలో న్యాయశాఖ కార్యదర్శి జి.ప్రతిభాదేవి, సీఐడీ ఐజి వినీత్ బ్రిజ్‌లాల్, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ అభిషిక్త్ కిషోర్, హోం, ఆర్థిక శాఖల ప్రత్యేక కార్యదర్శులు విజయ కుమార్, కె.ఆదినారాయణ పాల్గొన్నారు. అలాగే వర్చువల్‌గా డీజీపీ ద్వారకా తిరుమలరావు, ఎన్‌సీఆర్‌బీ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు త్వరితగతిన న్యాయం

- వివిధ కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి
- సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితులకు త్వరితగతిన న్యాయం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో అగ్రిగోల్డ్ ఆస్తులపై అధికారులతో సమీక్షించారు. అగ్రిగోల్డ్ బాధితులు పోగొట్టుకున్న ఆస్తులను సకాలంలో వారికి తిరిగి చేర్చే విధంగా వివిధ కేసుల సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఏపీ సీఐడీ తదితర విభాగాల అధికారులను ఆదేశించారు. సీఐడీ ఐజీ వినీత్ బ్రిజ్‌లాల్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేస్తూ అగ్రిగోల్డ్ మోసానికి సంబంధించి మొత్తం 23 జీవోలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసు తొమ్మిది రాష్ట్రాలతో ముడిపడి ఉందని పేర్కొంటూ అన్ని రాష్ట్రాల్లో కలిపి 19,18,865 మంది డిపాజిట్‌దారుల నుంచి మొత్తం సుమారు 6,380 కోట్ల వరకు వసూలు చేసి మోసగించిందని వివరించారు. ఈ కేసును వేగవంతంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ అభిషిక్త్ కిషోర్, న్యాయశాఖ కార్యదర్శి జి.ప్రతిభాదేవి, హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. వర్చువల్‌గా డీజీపీ ద్వారకా తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కుల చట్టంపై..

# అందరికీ అవగాహన కల్పించాలి

- సాంకేతిక పరిజ్ఞానం జోడింపుతో సత్ఫలితాలు
- 24 గంటల్లోపే రైతు ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ
- దిగ్విజయంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ
- రాష్ట్రస్థాయి అవగాహన సదస్సులో మంత్రి నాదెండ్ల




విజయవాడ (చైతన్యరథం): వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకుంటే జరిగే మోసాలను సులువుగా అరికట్టవచ్చని ఆహార, పౌరసరఫరాలు, వినియోగ దారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల హక్కు చట్టంపై రాష్ట్రస్థాయి అవగాహన సదస్సును మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించాల్సి బాధ్యత మనందరిపై ఉందన్నారు. మారుతున్న పరిస్థితుల దృష్ట్యా జాతీయ వినియోగదారుల చట్టంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన లేదన్నారు. వినియోగదారులకు ఈ చట్టం పై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు.

### గ్రామస్థాయి నుండీ..

గ్రామ స్థాయి నుండి పట్టణాల వరకు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గతంలో ఏదైనా వస్తువులు తయారు చేసినప్పుడు ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకునేవాళ్ళన్నారు. ఇప్పుడు అ పరిస్థితి లేదని, వినియోగదారుల చట్టాలను ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. వీటిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకునేలా క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ధాన్యం అమ్మకాల్లో రైతుల ఇబ్బందులను గుర్తించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాట్సాప్ మెసేజ్ ద్వారా రైతుల నుండి 22,80,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 48 గంటల్లో నగదు వారి ఖాతాల్లో జమ అయ్యే విధంగా ఏర్పాటు చేశామన్నారు. కాని అనుకున్న దానికన్నా ముందుగానే రైతుల ఖాతాల్లో 24 గంటల్లోనే రూ. 5,300 కోట్లు జమ చేసామన్నారు. అదే విధంగా దీపం-2 పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ పంపిణీ చేసినప్పుడు అనేక ఇబ్బందులు ఉన్నా వినియోగ దారులకు అనుకున్న సమయానికే 75,00,000 ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామన్నారు.

### జిల్లాల్లో ఫుడ్ ల్యాబ్స్..

వినియోగదారుల హక్కుల చట్టం గురించి మనం లోతుగా ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలన్నారు. మహిళలకు చట్టంపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వినియోగదారుల పరిరక్షణకు చట్టం తీసుకురావడం గొప్ప కాదని, చట్టాన్ని క్షేత్ర స్థాయిలో ప్రజల వద్దకు తీసుకువెళ్ళినపుడే న్యాయం జరుగుతుం దన్నారు. చట్టంపై గ్రామ, మండల, రాష్ట్ర స్థాయిలో అవగాహన కల్పించంచడమే కాకుండా కమిటీలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామ న్నారు. వ్యాపారస్తులు అమ్మకాలు పెంచుకోవడానికి తప్పుడు ప్రచారం చేస్తారని, అలాంటి వాటిని కట్టడి చేయాలంటే చట్టపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచు కొవాలన్నారు. జిల్లాల్లో ఫుడ్ ల్యాబ్స్ ఏర్పాటు చేసే విధంగా ముఖ్యమంత్రితో చర్చించి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ పేద బలహీనవర్గాలను ఆదుకునే విధం గా వినియోగదారుల చట్టంలో మార్పులను పొందు పరిచారన్నారు. ఏ చిన్న విషయంలో అయినా విని యోగదారుడు నష్టపోతే ఫిర్యాదు చేయవచ్చునన్నారు. రెండు సంవత్సరాల వరకూ ఫిర్యాదు చేయవచ్చన్నా రు. చట్టంపై అవగాహన లేకపోవడం వలన అనేక మంది వినియోగదారులు మోసపోతున్నారన్నారు. విద్యార్థులు మన దేశ భావి భారత పౌరులని, వీరు చట్టంపై అవగాహనా పెంచుకోవాలన్నారు. టాక్స్ అనేది ప్రభుత్వానికి ఒక ఆదాయ వనరుగా ఉంటుంద ని దీనిపై నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. వినియోగ దారుల హక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలన్నారు.

పౌర సరఫరాల శాఖ కమిషనర్ జీ వీరపాండ్యన్ మాట్లాడుతూ ప్రతీ ఏడాది వినియోగదారుల హక్కుల కోసం అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నా రు. వినియోగదారుల హక్కులపై అవగాహనా కోసం అనేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అనేకమైన పోటీలు నిర్వహించామన్నారు. విని యోగదారుల హక్కులను ప్రజల్లోకి విరివిగా తీసుకు వెళ్ళదానికి టెక్నాలజీని ఆయుధంగా వాడుకోవాలని, ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం ఇందులో ఉండాలన్నారు.

జిల్లా వినియోగదారుల ఫోరమ్ చైర్మన్ చిరంజీవి మాట్లాడుతూ వినియోగదారులు హక్కులతో పాటుగా బాధ్యతలు కూడా తీసుకోవాలన్నారు. రెండున్నర సంవత్సరాల్లో జిల్లాలో రూ.7 కోట్ల పరిహారాన్ని అందించామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విని యోగదారుల హక్కు చట్టంపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు.

జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి తొలుత తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వ హించిన పోటీల్లో విద్యార్థులకు, కన్స్యూమర్ వాలం టరీ ఆర్గనైజషన్ సభ్యులకు మంత్రి చేతుల మీదుగా అవార్డులు, మెమెంటో అందించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిధి మీనన్, బిఐఎస్ జేడి రమా కాంత్, సివిల్ సప్లైస్ అధికారులు ప్రసాద్,పాపారావు, లక్ష్మీనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

---

# సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌పై ఏసీబీ కేసు

## - నిధుల దుర్వినియోగం వ్యవహారం



అమరావతి (చైతన్యరథం): వైసీపీ పాలనలో చట్టాలను ఉల్లంఘించి మరీ ప్రభుత్వ పెద్దలు చెప్పినట్లుగా నడుచుకున్న సీనియర్ ఐపీఎస్ అధికారి ఎన్. సంజయ్‌పై ఏసీబీ కేసు నమోదైంది. గత ప్రభుత్వ హయాంలో అగ్నిమాపక శాఖ డీజీ, సీఐడీ విభాగాధిపతిగా పనిచేసిన సంజయ్ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇచ్చిన నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయనపై ఏసీబీ విచారణకు ఆదేశించింది. దీనిపై అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ కింద అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఏసీబీ అధికారులు లేఖ రాశారు. సీఎస్ నుంచి అనుమతి లభించడంతో సంజయ్‌పై కేసు నమోదైంది. ఏ1గా సంజయ్, ఏ2గా సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్ఫ్రా, ఏ 3గా క్రిత్వ్యాప్ టెక్నాలజీస్‌పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు.

### నిధుల దుర్వినియోగం

'అగ్నిమాపక శాఖలో నిరభ్యంతర పత్రాలు (ఎన్వోసీలు) ఆన్‌లైన్‌లో జారీచేసేందుకు అగ్ని-ఎన్వోసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ అభివృద్ధి, నిర్వహణ, 150 ట్యాబ్‌ల సరఫరా కాంట్రాక్టును సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్ఫ్రా సంస్థకు సంజయ్ అప్పగించారు. ఎలాంటి పనులూ జరగకపోయినా ఆ సంస్థకు రూ.59.93 లక్షల బిల్లులు చెల్లించేశారు. సీఐడీ తరపున ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ నిరోధక చట్టంపై దళితులు, గిరిజనులకు అవగాహన సదస్సుల నిర్వహణ కాంట్రాక్టును క్రిత్వ్యాప్ టెక్నాలజీస్‌కు ఇచ్చి, రూ.1.19 కోట్లు చెల్లించారు. ఈ సదస్సులు మొత్తం సీఐడీ అధికారులే నిర్వహించారు. క్రిత్వ్యాప్ సంస్థ అసలు సదస్సులే నిర్వహించకపోయినా బిల్లుల పేరిట దోచేశారు. ఈ మేరకు ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ.2 కోట్ల మేర నష్టం కలిగించారని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రభుత్వానికి రెండు వేర్వేరు నివేదికలు సమర్పించింది. వాటి ఆధారంగా ఇప్పటికే సంజయ్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేయగా.. తాజాగా ఏసీబీ కేసు నమోదైంది.

### ఆ సొమ్ము ఎవరికి చేరింది?

సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్ఫ్రా, క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ సంస్థల ఖాతాల్లో జమైన సొమ్ము ఎవరు విత్‌డ్రా చేశారు? అంతిమంగా ఎవరి వద్దకు చేరిందనేదానిపై ఏసీబీ విచారణ చేయనుంది. క్రిత్వ్యాప్, సౌత్రికా రెండూ ఒకే చిరునామాలో ఉన్నాయని, క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ డొల్ల కంపెనీ అని విజిలెన్స్ తేల్చింది. ఆ డొల్ల కంపెనీ ఏర్పాటు వెనక ఎవరున్నారు.. ఎందుకు ఏర్పాటు చేశారు.. నిధులు ఎలా పక్కదారి పట్టించారనేదానిపై ఏసీబీ వివరాలు సేకరించనుంది.

---

# అమరావతికి రూ.11 వేల కోట్ల రుణం

## హడ్కో సీఎండీతో మంత్రి నారాయణ భేటీ



ఢిల్లీ: రాజధాని అమరావతికి రుణం విడుదల, వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుపై ఆయా సంస్థలతో ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి నారాయణ చర్చలు జరిపారు. దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్న మంత్రి నారాయణ మంగళవారం హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్ఠ, జిందాల్ సా చైర్మన్ పృథ్వీరాజ్ జిందాల్‌తో సమావేశమయ్యారు.

రాజధాని అమరావతికి రుణ సమీకరణ ప్రక్రియపై హడ్కో సీఎండీతో నారాయణ చర్చించారు. రాజధాని నిర్మాణానికి రూ.11వేల కోట్ల రుణం ఇచ్చేందుకు ఇప్పటికే హడ్కో అంగీకారం తెలిపిన విషయం తెలిసిందే.

కాగా రాష్ట్రంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుపై పృథ్వీరాజ్ జిందాల్‌తో నారాయణ చర్చించారు. ఇప్పటికే గుంటూరు, విశాఖలో 2 ప్లాంట్ల ఏర్పాటుకు జిందాల్ ఆమోదం తెలిపారు. వీటికి అదనంగా రాష్ట్రంలో మరిన్ని ప్లాంట్ల ఏర్పాటుపై జిందాల్‌తో నారాయణ చర్చలు జరిపారు

చైతన్యరథం

# ఫైబర్ నెట్‌లో 410 మంది ఉద్యోగుల తొలగింపు

- ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ జీవీ రెడ్డి ప్రకటన
- అక్రమాలపై ఉక్కుపాదం మోపుతాం
- వందల సంఖ్యలో అక్రమ నియామకాలు
- గత ప్రభుత్వంలో నేతల సిఫార్సులతో అడ్డగోలు నియామకాలు

విజయవాడ(చైతన్యరథం): ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ సంస్థలో అవసరం లేకున్నా ఎక్కువ మంది ఉద్యోగులను గత ప్రభుత్వం నియమించిందని, అలాం టి 410 మందిని విధుల నుంచి తొలగిస్తున్నా మని సంస్థ చైర్మన్ జీవీరెడ్డి తెలిపారు.విజయవాడలోని ఫైబర్ నెట్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ జీవీ రెడ్డి మాట్లాడు తూ గత పాలకులు 5 ఏళ్లలో అవసరానికి మించి ఎక్కువ మందికి ఏ విధమైన నియామక ఉత్తర్వులు లేకుండా, కనీసం విచారణ కూడా లేకుండానే నాయ కులు వాట్సప్ మెసేజ్ పెడితే ఉద్యోగాలు ఇచ్చార న్నారు. ఆ విధంగా ఉద్యోగాల్లో చేరిన వారు సంస్థ కోసం పనిచేస్తే ఫర్వాలేదు కానీ, వారు శాసనసభ్యుల ఇండ్లలో వంట పనులు, పార్లమెంట్ సభ్యుల వద్ద డ్రైవర్లుగా పనిచేస్తూ ఫైబర్ నెట్ నుంచి జీతాలు తీసు కుంటున్నారన్నారు. పనేమో వారికి సిఫా ర్సుల లేఖలు ఇచ్చిన వారి ఇళ్లల్లో చేస్తూ... జీతాలు మాత్రం ఫైబర్ నెట్ కార్యాలయంలో తీసు కుంటున్నారన్నారు. వారికి కనీసం అపాయింట్‌మెంట్ లెటర్స్ కూడా లేకుండా డైరెక్ట్‌గా పే రోల్స్ లోకి తీసుకున్నారన్నారు. అందుకే అలా గుర్తించిన 410 మందిని తొలగిస్తున్నా మన్నారు. ఉద్యోగుల్లో ఇంకా అనర్హులు ఉంటే వారిని కూడా తొలగిస్తామన్నారు. 70-75 శాతం మంది వరకు అవ సరం లేకున్నా ఉద్యోగులను తీసుకున్నారన్నారని జీవీ రెడ్డి తెలిపారు.



## నిబంధనల మేరకే నిర్ణయాలు

తాను చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించాక ఏ నిర్ణయం తీసుకున్నా ప్రభుత్వ నిబంధనలు ప్రకారమే తీసుకుంటున్నామన్నారు. ఉద్యోగుల పట్ల తనకు ఏవిధమై వ్యతిరేకత లేదన్నారు. అపాయింట్‌మెంట్ లెటర్స్ లేని వాళ్లను తక్షణమే తొలగిస్తున్నామన్నారు. అలాంటి వారి వల్ల నేడు సంస్థ నెలకు రూ. 4 కోట్లు చెల్లించాల్సి రావడంతోపాటు దివాళా అంచున ఉందన్నారు. ఎవరు ఎక్కడ పనిచేస్తున్నారో తెలియకుండా ఉందని, అలాంటి వారిని ఉపేక్షించకూడదన్నారు. తాము కక్షతో, దురుద్దేశంతో ఉద్యోగులను తొలగించడం లేదన్నారు. గత ప్రభుత్వం ఫైబర్‌నెట్ సంస్థ పేరిట రూ. 1200 కోట్లు అప్పులు తీసుకుందని, అంతే కాకుండా సంస్థకు రూ. 900 కోట్ల మేర బకాయిలు పెట్టిందన్నారు. అక్రమంగా నియమితులైన ఉద్యోగులను తీయకపోతే సంస్థ రోడ్డున పడుతుందన్నారు. తొలగించిన ఉద్యోగులు ఎక్కువ మాట్లాడినా, ఇబ్బందులకు గురిచేసినా ఇంతవరకూ తీసుకున్న వేతనాలు రికవరీ చేసి, కేసులు పెట్టాల్సి వస్తుందని జీవీ రెడ్డి స్పష్టం చేశారు. ఉద్యోగులను నియమించిన వారికీ లీగల్ నోటీసులు ఇచ్చి వివరణ కోరతామన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి ఎండీ లెక్కలేని తనంగా వ్యవహరించారన్నారు.

## లాభాల్లో ఉన్న సంస్థ నష్టాల్లోకి..

ఇలా ఉద్యోగుల నియామకానికి అనుమతులు ఇచ్చిన వారికి లీగల్ నోటీసులు పంపిస్తామని, అవసరమైతే వేతనాల కింద తీసుకున్న మొత్తాన్ని రికవరీ చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఇష్టమొచ్చినట్లు ఉద్యోగులను రిక్రూట్ చేశారు...దాన్ని సరిచేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు.. లేకపోతే తాము తప్పు చేసిన వారమవుతామన్నారు. లాభాల్లో ఉన్న సంస్థ గత పాలకుల నిర్వాకంతో నష్టాల్లోకి వెళ్లింది. రూ.2,160 కోట్ల అప్పులు చేసి వెళతారా అని ప్రశ్నించారు?.. ప్రభుత్వ రంగ సంస్థను ఒక పద్ధతి ప్రకారంగా నడపాలన్నారు.

## 10 రెట్లు పెరిగిన జీతాల వ్యయం

2019కి ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి హయాంలో 108 మంది ఉద్యోగులకి నెలకు రూ.40 లక్షలు చెల్లించగా గత ప్రభుత్వంలో 1,360 మంది ఉద్యోగులకు నెలకు రూ.4 కోట్లు చెల్లించారన్నా రు. గతంలో కన్నా జీతాలపై చేస్తున్న ఖర్చు 10 రెట్లు పెరిగిందన్నారు. ఈ 5 ఏళ్లలో ఫైబర్ నెట్ సేవలను పూర్తిగా నిర్వీర్యం చేసేశారన్నారు. పెరగాల్సిన కనెక్షన్లు 10 లక్షల నుంచి సగానికి 5 లక్షలకు తగ్గి సంస్థను దివాళా అంచుకి తెచ్చారన్నా రు. సంస్థలో జరిగిన అక్ర మాలపై ఉక్కు పాదం మోపి, పూర్తిగా ప్రక్షాళన చేస్తా మన్నారు. ప్రభుత్వ కార్పొరేట్ ఆఫీసును ఒక పద్ధతి అనేది లేకుండా గత ప్రభుత్వం నడిపిందని జీవీ రెడ్డి తప్పుబట్టారు.

# బోగస్ పట్టాలు సృష్టించి వైసీపీ నేతల నిర్వాకం

- గిరిజనుల భూముల ముంపు పరిహారంలో రూ.కోట్లు స్వాహా
- బయటకురాకుండా అంబటి, అనంత్‌బాబుకు ముడుపులు
- సీబీఐ విచారణకు ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు

మంగళగిరి(చైతన్యరథం): దేవీపట్నం మండలం గుబ్బలంపాలెం ముంపు గ్రామం లో గిరిజనుల భూములకు నకిలీ పట్టాలు సృష్టించి వైసీపీ దళారులు వందల కోట్ల పరి హారం కొట్టేసిన వ్యవహారంపై టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఫిర్యాదు అందింది. ఈ వ్యవహారంలో దండంగి గ్రామానికి చెందిన కోమలి కిషోర్ సత్యనారాయణ, పెద్దబ్బులు, మాజీ జెడ్పీటీసీ మట్టారాణి భర్త రాంబాబు, ముంద్రు మధుసూదనరావులు ప్రధాన పాత్రధారులుగా టీడీపీ మండల ప్రధాన కార్యద ర్శి మట్టా మెహర్‌బాబా గౌడ్ పేర్కొన్నారు. అప్పటి కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ విచా రణ చేపట్టి దోపిడీ నిజమేనని తేల్చగా.. దోపిడీదారులు నాటి మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ అనంత్‌బాబు, అప్పటి ఎమ్మెల్యే నాగపల్లి ధనలక్ష్మికి పెద్దమొత్తంలో ముడుపులు కట్టబెట్టి వ్యవహారాన్ని బయటకు రాకుండా చేశారని తెలిపారు. దాదాపు రూ.800 కోట్లకు పైనే దోపిడీ ఉంటుందని..దీనిపై సీబీఐతో విచారణ చేపట్టాలని కోరారు. ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహన్‌కృష్ణ అర్జీలు స్వీకరించారు.



– తమకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన భూమిపై పెద్దిరెడ్డి అనుచరుల కన్నుపడిం దని.. వారికి అధికారులు సహకరిస్తూ తమ భూమి రికార్డులు మార్చారని చిత్తూరు జిల్లా పుంగనూరు మున్సిపాలిటీ మెలిపట్ల గ్రామానికి చెందిన ఎస్.షమీవుల్లా ఫిర్యాదు చేశాడు. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

– పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అతని అనుచరుడు శ్రీపాదరాజు, తహసీల్దార్ పి.వెంక టరాయులు, జె.మోహన్‌లు కలిసి తమ భూమికి అక్రమ డాక్యుమెంట్లు సృష్టించి కొట్టేశారని చిత్తూరు జిల్లా పుంగనూరుకు చెందిన తుంగా రమాదేవి ఫిర్యాదు చేసింది. దీనిపై గతంలో అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని కోరింది. అలాగే గత 80 సంవత్సరాల నుంచి తాము షాపు పెట్టుకుని జీవిస్తుండగా గత ప్రభుత్వంలో తమ షాపును అక్రమంగా కూల్చారని తెలిపింది.

దీనిపై కోర్టుకు వెళ్లగా తమకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చినా మున్సిపల్ కమిష నర్ పి.మధుసూధన్‌రెడ్డి అడ్డగోలుగా వ్యవహరిస్తూ మరొకరికి ఆ ప్లేస్‌లో షాపులు కట్టు కోవడానికి పర్మిషన్ ఇస్తున్నాడని వివరించారు.
అతనిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసింది.

– గతంలో తాగునీటి ట్యాంకు కోసం రూ.12 కోట్లు ఖర్చు పెట్టి ఎస్ఎస్‌సి ట్యాంక్ నిర్మించినా తుంగభద్ర నుంచి సరైన పైపులైన్ వ్యవస్థ లేకపోవడంతో నీటిని నిల్వ చేయ లేకపోతున్నారని కర్నూలు జిల్లా కౌతాళంకు చెందిన వల్లూరి అడివప్ప సమస్యను విన్న వించారు. పైపులైన్ నిర్మాణం చేపట్టి నీటిని నిల్వ చేస్తే 15 గ్రామాలకు తాగునీటి కష్టాలు తీరుతాయని విజ్ఞప్తి చేశాడు.

– ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం తెల్లాబాడుకు చెందిన పలువురు గ్రామస్తులు సమస్యను వివరిస్తూ గ్రామంలోని ప్రధాన రహదారిని కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు చేశారు. ఆ అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి సగంలో ఆగిపోయిన రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

– 2019లో దేవరం పంచాయతీలో తాను సీసీ రోడ్డు పనిచేయగా నేటికీ బిల్లులు రాలేదని దయచేసి తనకు రావాల్సిన బిల్లులు ఇప్పించాలని ప్రకాశం జిల్లా దర్శి మండ లం శేషంవారిపాలెం గ్రామానికి చెందిన నానబాల అంకయ్య వినతిపత్రం అందజేశాడు.

– వైద్య ఆరోగ్య శాఖలో 2002 డీఎస్సీ ద్వారా నియమితులై 22 ఏళ్లుగా కాంట్రాక్ట్ విధానంలో విలేజ్ హెల్త్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించి ఉద్యోగాల్లో నుంచి తొలగించిన తమను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకుని తమను పర్మినెంట్ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.





# కూటమితోనే అభివృద్ధి సాధ్యం

- గత ఐదేళ్లలో రోడ్లపై తట్ట మట్టి కూడా వేయలేదు
- కేంద్రం ఇచ్చే నిధుల్ని కూడా దారిమళ్లించారు
- ఇప్పుడు అభివృద్ధిపై విమర్శలు సిగ్గుచేటు
- రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విజయవాడ భారతి నగర్ 3వ లైనులో సీసీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం మంత్రి రవీంద్ర శంకుస్థాపన చేశారు. దాదాపు రూ.14 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి చొరవ తీసుకున్న స్థానిక కార్పొరేటర్ సాంబశివరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గత పాలకులు విజయవాడ నగరాన్ని అభివృద్ధికి దూరం చేశారని, కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని ధ్వజమెత్తారు. వారి పాపాల కారణంగానే బుడమేరు వరదలతో విజయవాడ నగరం అతలాకుతలమైందన్నారు. బుడమేరు కాలువ గట్లపై నుండి మట్టి తవ్వుకుని అమ్ముకున్నారని ధ్వజమెత్తారు. అంత పెద్ద స్థాయిలో వరదలు ముంచెత్తినా.. సీఎం చంద్రబాబు తన పాలనా దక్షతతో పది రోజుల్లో నగరం మొత్తాన్ని యథా స్థితికి తీసుకొచ్చారు. ఎప్పుడూ ఎక్కడా ఏ ఒక్కరూ ఇవ్వని విధంగా బాధిత కుటుంబాలకు ప్యాకేజీ ఇచ్చారన్నారు. గత పాలకులు 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా దారి మళ్లించారు. రోడ్లు, డ్రైనేజీలు గాలికి వదిలేశారు. కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని జగన్ రెడ్డి అండ్ కో నాశనం చేసింది. కానీ ఈ రోజు మాత్రం పిలిస్తే పలికే ప్రభుత్వం వచ్చింది. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల నిర్మాణాలు, అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు. కేంద్రం నుండి భారీగా నిధులు తీసుకొస్తున్నాం. అమృత్ పథకం కింద నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అమరావతి గురించి కొంత మంది చేతకాని దద్దమ్మలు పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే సుమారు రూ.50 వేల కోట్లతో అమరావతి నిర్మాణాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసి చూపిస్తుంది. ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన గుంతలు పూడ్చివేత చేపట్టాం. రోడ్ల నిర్మాణాలు చేస్తున్నాం. సంక్రాంతి నాటికి గుంతల రహిత రహదారులు లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం. త్వరలోనే ఇళ్ల నిర్మాణాలకు కూడా శ్రీకారం చుట్టబోతున్నాం. ఆరు నెలల్లోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. పెట్టుబడులు తీసుకొస్తాం. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.



## విజయవాడ కోర్టుకు ఏపీ, తెలంగాణ నేతలు

- ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ నేతలపై 17 ఏళ్ల నాటి కేసు
- ఓబులాపురం గనుల్లో అక్రమ మైనింగ్ పరిశీలన వ్యవహారం

విజయవాడ (చైతన్యరథం): ఉమ్మడి రాష్ట్రంలో ఓబులాపురం గనుల్లో 2007 జులై 21న అక్రమ మైనింగ్ పరిశీలనకు వెళ్లిన వారిపై నమోదైన కేసుకు సంబంధించి రెండు రాష్ట్రాలకు చెందిన పలువురు నాయకులు మంగళవారం విజయవాడలోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసు విచారణను కోర్టు వచ్చే ఏడాది జనవరి 8వ తేదీకి వాయిదా వేసింది.

2007 జులై 21న అనంతపురం జిల్లా డి.హీరేహాళ్ మండలంలోని ఓబులాపురం ఇనుప గనుల పరిశీలనకు అప్పటి ఉమ్మడి రాష్ట్ర తెలుగుదేశం నేతలు ఓ బృందంగా వెళ్లినప్పుడు పోలీసులు కేసు నమోదు చేశారు. మొత్తం 21 మందిపై కేసు నమోదు చేయగా.. అందులో ముగ్గురు కేసు విచారణ దశలో ఉండగానే మృతి చెందారు. మిగిలిన అందరూ మంగళవారం నాటి విచారణకు హాజరుకావాల్సిందేనని గత విచారణ సమయంలో న్యాయాధికారి ఆదేశించారు. దీంతో రెండు రాష్ట్రాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, సీనియర్ నాయకులు విచారణకు హాజరయ్యారు.

అభియోగాలు నమోదైన ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు నాగం జనార్ధన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయకర్రావు, దేవినేని ఉమామహేశ్వరరావు, నిమ్మకాయల చినరాజప్ప, పడాల అరుణ, అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, నేతలు వేం నరేందర్రెడ్డి, చిన్నం బాబు రమేష్, బొమ్మిడి నారాయణరావు, మసాల పద్మజ, పూల నాగరాజు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, గురుమూర్తి, మెట్టు గోవిందరెడ్డి, యలమంచిలి బాబూరాజేంద్రప్రసాద్ ప్రత్యేక కోర్టు న్యాయాధికారి ముందు హాజరయ్యారు.

పోలీసులు పేర్కొన్న అంశాలపై అభియోగాలు ఎదుర్కొంటున్న నేతల నుంచి 313 వాంగ్మూలాన్ని న్యాయాధికారి రికార్డు చేశారు. తమపై తప్పుడు కేసు బనాయించారని, ఎస్ఐఆర్‌లో పొందుపరిచిన విధంగా తాము ఎక్కడా ఎలాంటి నేరానికి పాల్పడలేదని న్యాయాధికారి ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. న్యాయస్థానంపై విశ్వాసం ఉందని, కచ్చితంగా న్యాయం గెలుస్తుందని విచారణ అనంతరం అభియోగాలు ఎదుర్కొంటున్న నేతలు తెలిపారు.

ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీలో బలమైన నేతల్లో ఒకరైన నాగం జనార్ధన్రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్రావు తదితరులు కోర్టు కేసులో భాగంగా రాష్ట్ర విభజన అనంతరం విజయవాడ రావడం, పాత మిత్రులను కలుసుకున్న తరుణంలో ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకుని తాజా పరిణామాలపై చర్చించుకున్నారు. ప్రస్తుతం ఈ నాయకుల్లో పలువురు ఇతర పార్టీల్లో ఉన్నప్పటికీ టీడీపీ కలిసిపనిచేసినప్పటి రోజులను గుర్తు చేసుకుని స్నేహపూర్వకంగా పలకరించుకున్నారు. వీరి తరపున వాదోపవాదాలు జరిపిన న్యాయవాదుల్లో గూడపాటి లక్ష్మీనారాయణ, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, ఎం వివి సత్యనారాయణ ఉన్నారు.

## కొనసాగుతున్న అల్పపీడనం

- మూడు రోజులపాటు రాష్ట్రంలో వర్షాలు

విశాఖపట్నం (చైతన్యరథం): బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో కోస్తా జిల్లాలకు భారీ వర్షాల ముప్పు పొంచి ఉంది. నైరుతి బంగాళాఖాతాన్ని ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడిందని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ వెల్లడించింది. బలపడిన అల్పపీడనం ప్రస్తుతం అదే ప్రాంతంలో కొనసాగుతోందని...ఇది ఏపీ, ఉత్తర తమిళనాడు తీరాల వైపు పయనిస్తుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఇది మళ్లీ బలపడుతుందా లేక బలహీనపడుతుందా అనే దానిపై స్పష్టత లేదు. ప్రస్తుతం తీరానికి సమీపంలో కదులుతున్న నేపథ్యంలో మేఘాలు కమ్ముకుని, చలిగాలులు వీస్తున్నాయి. దీని ప్రభావంతో మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డా. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

**బుధవారం:** శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, అన్నమయ్య జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉంది.

**గురువారం:** ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. ఏలూరు, కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, కర్నూలు, వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉంది.

**శుక్రవారం:** ప్రకాశం, నంద్యాల, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

### చంద్రన్న చొరవతో

## పారిశ్రామిక వాడలుగా ఏజెన్సీ ప్రాంతాలు

- ఎన్డీఏ ప్రభుత్వం గిరిజన పక్షపాతి
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు నరహరి వరప్రసాద్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి వేగంగా బాటలు వేస్తోందని, చంద్రన్న చొరవతో ఏజెన్సీ ప్రాంతాలు పారిశ్రామిక వాడలుగామారనున్నాయని రాష్ట్ర , ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహరి ప్రసాద్ అన్నారు. ఇటీవల కాలంలో గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో 2 వేల కిలోమీటర్లకు పైగా రోడ్ల సదుపాయం కల్పించడానికి మంత్రివర్గం నిర్ణయించడం శు భపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. మంత్రులను ఏజెన్సీ ప్రాంతాలకు పంపి సమీక్షలు నిర్వహించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజన అభివృద్ధి అజెండాను అమలు చేస్తున్నారని తెలిపారు. విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార-వాణిజ్య అవకాశాలన్నింటినీ మెరుగుపరచడానికి రోడ్లు ఆవశ్యకం అని గుర్తించిన చంద్రబాబు గిరిజన ప్రాంతాల్లో రోడ్ల సదుపాయం మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలో గిరిజనులకు సరైన వైద్యం అందక తీవ్ర అవస్థలు పడ్డారు. గిరిజనుల అవస్థలపై ఏమాత్రం చలించని జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లలో పరిస్థితి మెరుగుపర్చేందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దీంతో గిరిజనులకు సరైన సమయంలో వైద్యం అందక మృత్యువాత పడ్డ సంఘటనలు ఎన్నో ఉన్నాయి. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్న ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డోలీ మోతలను అరికట్టడానికి చర్యలు తీసుకుంది. ఏజెన్సీ ప్రాంతాలలో సరైన రోడ్ల సదుపాయం లేక పెట్టుబడి పెట్టేందుకు కంపెనీలు పెట్టడానికి ముందుకు రావడం లేదు. రోడ్ల నిర్మాణంతో ఇకపై పెట్టుబడులు వచ్చి గిరిజనులకు ఉపాధి దొరికే అవకాశం మెండుగా ఉంటుంది. తద్వారా వాణిజ్యం మెరుగుపడుతుంది. ఇటీవల కాలంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్వతీపురం, మన్యం జిల్లాల్లో వందల కోట్ల రూపాయలతో నిర్మించే రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేయటమే ఎన్డీఏ ప్రభుత్వం గిరిజన పక్షపాతి అనడానికి నిదర్శనం.

గత ఐదేళ్లలో ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి ఏనాడూ గిరిజన ఏజెన్సీ ప్రాంతాలలో పర్యటించి గిరిజనుల సమస్యలను తెలుసుకోలేదని దుయ్యబట్టారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం గిరిజనులను దోచుకుతినడమే అజెండాగా పెట్టుకుని గిరిజన నిధులను పక్కదోవ పట్టించి గిరిజనులకు తీవ్ర ద్రోహం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం ఆరు నెలలు దాటకముందే రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టిందని, సీఎం చంద్రబాబు.. గిరిజనుల ఆపద్బాంధవుడుగా పేరుగాంచారని నరహరి కొనియాడారు.

## రోడ్ల నిర్మాణంతోనే అభివృద్ధి సాధ్యం



కురుపాం (చైతన్యరథం): పల్లెలు అభివృద్ధికి లింకు రోడ్లు అవసరమని కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ ప్రభుత్వానికి రెండు కళ్లు అని చెప్పారు. సోమవారం కుదమ పంచాయతీలో గంగరాజపురం గదబవలస - సింగనాపురం గ్రామాల మధ్య, డంగభద్ర పంచాయతీ కేంద్రం నుంచి డంగభద్ర-గదబవలస గ్రామాల మధ్య బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు, అరకు పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ, వట్టిగెడ్డ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మూడడ్ల సత్యంనాయుడు, వైస్ చైర్మన్ ముంజేటి ప్రసాద్, డంగభద్ర సర్పంచ్ జోగి భుజంగరావు, ఎంపీడీవో ఎస్.రమేష్ పాల్గొన్నారు.

## పర్యాటకులకు అందుబాటులో ప్రత్యేక రైలు



అరకు (చైతన్యరథం): పర్యాటకుల సౌకర్యార్థం విశాఖ-అరకులోయ మధ్య ఈ నెల 28 నుంచి ప్రతి శని, ఆదివారాలు ప్రత్యేక రైలును ప్రవేశపెడుతున్నామని వాల్తేరు డివిజన్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. 08525 నంబరు గల రైలు ఈ నెల 28 నుంచి జనవరి 19వ తేదీ వరకు ప్రతి శని, ఆదివారాల్లో ఉదయం 8.30 గంటలకు విశాఖలో బయలుదేరి 11.45 గంటలకు అరకులోయ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 08526 నంబరుతో ఈ రైలు అదేరోజు మధ్యాహ్నం 2.00 గంటలకు అరకులోయలో బయలుదేరి సాయంత్రం 6.00 గంటలకు విశాఖ చేరుతుంది.

## కొండపల్లి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరికలు



గజపతినగరం (చైతన్యరథం): రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన చూసి, ఆయనపై ఉన్న నమ్మకంతో వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరుతున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం గజపతినగరంలోని పార్టీ కార్యాలయంలో దత్తిరాజేరు మండలం కె.కొత్తవలస, పెదకాద, మరడాం, పి. లింగాలవలస, వంగర గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు, 400 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. వీరికి ఆయన కండువాలు వేసి ఆహ్వానించారు. పెదకాద సర్పంచి జి.మంగ, ఉప సర్పంచి ఎస్.ఈశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు ఎన్.సత్యం, ఎస్.రవికుమార్, కె.కొత్తవలస సర్పంచి వి.వెంకటనాయుడు, మాజీ సర్పంచి అప్పలనాయుడు, నలుగురు వార్డు సభ్యులు, మరడాం సర్పంచి పి. రామలక్ష్మి, మాజీ సర్పంచి రామారావు, పి. లింగాలవలస నుంచి జి. నారాయణ, కె.తిరుపతి, కె. పరసయ్య, వంగరకు చెందిన డి. రామకృష్ణ, రామునాయుడు, కె. బంగారునాయుడు తదితరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దత్తిరాజేరు మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి ఈశ్వరరావు, మోహనరావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## జగన్ అవినీతిపై విచారణ జరిపిస్తున్నాం : రామ్మోహన్



శ్రీకాకుళం (చైతన్యరథం): జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపిస్తున్నామని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు నేతృత్వంలో దిశా సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో 20 సూత్రాల పథకం చైర్మన్ లంకా దినకర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. తమకు రాజకీయ, వ్యక్తిగత కక్షలు ఉండవని చెప్పారు. జలజీవన్ మిషన్, హౌసింగ్ పథకాల్లో అధికారిక లెక్కలకు క్షేత్ర స్థాయి పనులకు పొంతన లేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అనేక అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. నాటి ప్రభుత్వ వైఫల్యాలు నేటికీ వెంటాడుతున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగంపై దిశా సమావేశంలో చర్చించామని అన్నారు. రాష్ట్రం, కేంద్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వం ఉండటం ఏపీకి ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు

సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకుంటామని తెలిపారు. అటల్ బీహారీ వాజపేయి జయంతి కార్యక్రమం ఢిల్లీలో ఘనంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలిపారు. వాజ్‌పేయి మంచి సంస్కరణ వాది అని చెప్పారు. చంద్రబాబు, వాజపేయి కాంబినేషన్లో అనేక సంస్కరణలకు నాంది పలికారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## భూముల రీసర్వే విధానంతో నష్టపోయిన రైతులు

శ్రీకాకుళం (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన భూ ముల రీ సర్వే విధానం వల్ల ఎంతో మంది రైతులు ఇబ్బందిపడుతున్నారని, వాటిని సరిచేయకుండా నిర్లక్ష్యంగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంపై ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే రవికుమార్ తహసీల్దార్ కార్యాలయాలకు వస్తున్న సమయంలో బూర్జ మండలం ద్వారకవలస గ్రామానికి చెందిన ధర్మవరపు ఆదిలక్ష్మి అనే వికలాంగురాలు ఆయన్ని కలిసి తన సమస్యను వివరించింది. తన భూమిని రీసర్వే నిర్వహించిన అధికారులు ఇతరుల పేరున నమోదు చేశారని, పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. దీనిపై స్పందించి ఆయన వెంటనే సంబంధిత వీఆర్‌వోతో ఫోన్‌లో మాట్లాడి తక్షణమే ఈ సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.

## తీరం కోతకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే గంటా



భీమునిపట్నం (చైతన్యరథం): భీమిలి బీచ్ రోడ్డు కోతకు గురికాకుండా శాశ్వత చర్యలు తీసుకుంటామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. భీమిలిలోని పలు ప్రాంతాలను మంగళవారం సందర్శించారు ఇటీవల సముద్రం కోతకు గురవుతున్న బోయివీధి ప్రాంతాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీచ్ రోడ్డు కోత నివారణ కోసం వీఎంఆర్ ఏ, ఆర్ అండ్ బి అధికార్లకు చర్చించి శాశ్వత పరిష్కారం లభించేలాగ చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

అలాగే భీమిలిలోని బ్యాంక్స్, మెయిన్ రోడ్డు, బీచ్ రోడ్డు విస్తరణతో ఈ ప్రాంతం స్వరూపమే మారిపోతుందన్నారు. భీమిలిలో కొత్తగా జీవీఎంసీ నిర్మిస్తున్న దుకాణ సముదాయాన్ని ఆయన పరిశీలించారు త్వరలోనే దీనిని పూర్తిచేయించి వినియోగంలోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఆర్డీఓ కె సంగీతామాధుర్, ఏసీపీ రామకృష్ణ, జెడ్పీ ప్రేమప్రసన్నవాణి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత హత్యకు పథకం వేసింది అప్పలరాజు అనుచరులే

కాశీబుగ్గ (చైతన్యరథం): 'ప్రశాంతంగా ఉండే పలాస ప్రాంతంలో హత్యా రాజకీయాలు చేస్తారా? అని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును ఉద్దేశించి ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రశ్నించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజును బిహార్ ముఠాతో హతమార్చేందుకు పథకం వేసిన పలువురు వైకాపా కార్యకర్తలు పోలీసులకు చిక్కిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో పలాసలోని టీడీపీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. 'ఎన్నికల వరకే రాజకీయాలు చేయాలి. తరువాత అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలి. హత్యకు పథకం వేసి పట్టుబడిన బిహార్ ముఠా తప్ప మిగిలిన నిందితులు అప్పలరాజు అనుచరులే. టీడీపీకి, గౌతు కుటుంబానికి నాగరాజు అండగా ఉన్నాడనే కారణంతో హతమార్చాలని కుట్ర పన్నారు. చిల్లర రాజకీయాలు మానుకోవాలి. గత ఐదేళ్లలో ప్రతిపక్షాలను ఇబ్బందులు గురి చేయడం తప్ప అభివృద్ధి పనులు చేపట్టలేదు. టీడీపీ కార్యకర్తలపై ఎటువంటి దాడి జరిగినా అప్పలరాజే బాధ్యత వహించాలి. ఆయన ఇప్పుడు హత్యా రాజకీయాలు చేస్తున్నారు. హత్యాయత్నం ఘటనపై మాజీమంత్రి ప్రజలకు సమాధానం చెప్పాలి' అని డిమాండ్ చేశారు. ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, టీడీపీ నాయకులు పి.విఠల్రావు, డి.శ్రీకాంత్, ఎల్. కామేశ్వరరావు, డి. హేమబాబు చౌదరి, మల్లా శ్రీనివాసరావు, రవిశంకర్ గుప్తా, సప్ప నవీన్, గాలి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

